సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

గురువారం 24-8-2017

అవాంతరాలను అధిగమించి..




- సింగోటం కామన్ సర్వీస్ సెంటర్‌కు ప్రత్యేక గుర్తింపు
- జాతీయస్థాయిలోప్రశంసలు
- తక్కువ వేతనంతో మెరుగైన సేవలు
- అవార్డు రావడంపై గ్రామస్తుల హర్షం

వివరాలు 11లో ▶

మినీ FOCUS సాక్షి

నేటి మినీ ఫోకస్ 9 లో..



మిషన్ చకచకా



జిల్లాలోని తిమ్మాజిపేటలో జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ పనులు

90శాతం పూర్తయిన 'భగీరథ' పనులు

- నవంబర్‌లోగా పూర్తి చేస్తామంటున్న కలెక్టర్
- జిల్లాలో 2వేల కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం
- నెలరోజుల ముందే ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- బిజినేపల్లి వద్ద పైపుల తయారీకి ప్లాంటు
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచిన మంత్రి జూపల్లి

- సాక్షి, నాగర్‌కర్నూల్ వివరాలు 2లో ▶

నవంబర్ నాటికి పూర్తి చేస్తాం



జిల్లాలో మిషన్ భగీరథ పథకం పనులను నవంబర్ మొదటి వారంలోగా పూర్తి చేస్తాం. 43 స్ట్రక్షర్స్‌కు గానూ 22స్ట్రక్షర్ల నిర్మాణం పూర్తయింది. మిగిలినవి చివరిదశకు చేరుకున్నాయి. అక్టోబర్ 15నాటికి పంపుసెట్లను బిగించి ట్రయల్‌రన్ నిర్వహిస్తాం. జిల్లాలో 2వేల కిలోమీటర్ల మేర పైపులైన్లు దాదాపు పూర్తయ్యాయి. గ్రామాల డిస్ట్రిబ్యూషనరీ, నీటి సరఫరా పనులు కూడా 90శాతం పూర్తి కావచ్చాయి. అనుకున్న లక్ష్యం కన్నా నెలరోజుల ముందే ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. – ఈ.శ్రీధర్, కలెక్టర్

నీలివిప్లవంపై నీలినీడలు



చుక్కనీరు లేక ఎండిపోయిన తాడూరు చెరువు

- వర్షాలు లేక నిండని చెరువులు, కుంటలు
- జిల్లాలో 30 చెరువులు, 30కుంటల్లోనే నీరు
- వీటిలో 30లక్షల చేపలు వదిలేందుకు అవకాశం
- 4 రిజర్వాయర్లలో మరో 13లక్షలు మాత్రమే వదిలేందుకు వీలు
- లక్ష్యంలో 30శాతానికి మించని పరిస్థితి

నాగర్‌కర్నూల్: మత్స్య సంపద పెంపు లక్ష్యంగా అమలు చేస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం వరణుడి దెబ్బకు అనుకున్న లక్ష్యం నెరవేరేలా లేదు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వర్షాలు అనుకున్న స్థాయిలో లేకపోవడంతో జిల్లాలోని చెరువులు నీళ్లలేక కళావిహీనంగా మారాయి. దీంతో చెరువుల్లోకి

మిగతా 2వ పేజీలో ▶

నీళ్లున్న చెరువుల్లో వదులుతాం



జిల్లాలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గల పరిధిలో 30 చెరువులు, 30కుంటల్లో నీరున్నట్లు గుర్తించాం. అదేవిధంగా నాలుగు రిజర్వాయర్లలో నీరుండడంతో వాటిలో చేపపిల్లలను వదిలేందుకు సిద్ధమవుతున్నాం. ప్రస్తుతం 40లక్షల చేపపిల్లలు వారం రోజుల్లో వదులుతాం. మిగతా చెరువుల్లో నీరు వచ్చినపుడు వదులుతాం. – నాగులు, జిల్లా మత్స్యశాఖాధికారి

ప్లీజ్.. మమ్మల్ని క్షమించండి!

ప్రేమికుల బలవన్మరణం

- తిమ్మాజిపేట

- చెట్టుకు ఉరి వేసుకుని తనువు చాలించిన యువతీయువకులు
- యువకుడికి గతంలోనే వివాహం

3లో

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను రెండు భాగాలుగా విభజించాలి

అచ్చంపేట రూరల్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం అచ్చంపేటలోని టీఎన్‌జీఓ భవనంలో పాలమూరు అధ్యయన వేదిక ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. నీళ్ల కోసం నిర్వాసితుల కోసం న్యాయబద్ధంగా పోరాడుదామన్నారు. మహబూబ్‌నగర్‌కు నిర్వాసితుల సమస్య, నీళ్లు అందించే విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. పాలమూరు భూములను ముంచి నల్లగొండకు నీళ్లు తీసుకెళ్లడం సరైంది కాదన్నారు. రెండు ప్రాజెక్టుల పేరుతో కాల్వలు తవ్వి ఇక్కడి భూములను ముంచుతున్నారన్నారు. చంద్రసాగర్‌కు నీళ్ల కాల్వలు తవ్వి లిఫ్టు ద్వారా అమ్రాబాద్ మండలానికి నీళ్లు ఇవ్వవచ్చన్నారు. నిర్వాసితుల, నీళ్ల సమస్య పరిష్కారానికి ప్రజలను చైతన్యం చేసి ఈనెల 28న ఉమ్మడి జిల్లాల్లోని 14నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ అనీఫ్, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు లక్ష్మీనారాయణ, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్పొరేషన్ ద్వారా పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వీటిని వినియోగించుకోవాలని జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గి శ్రీకాంత్‌శర్మ, రఘునాథ్ రావు, నర్స వెంకటేశ్వర్‌రావు, రాజశేఖరశర్మ సూచించారు. బుధవారం ఇందుకు సంబంధించి వారు రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ కార్పొరేషన్ డైరెక్టర్ జోషి గోపాలశర్మను కలిసి జిల్లా బ్రాహ్మణులకు ప్రాధాన్యతనివ్వాలని వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని బ్రాహ్మణులంతా కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాలని కోరారు. త్వరలో జిల్లాలో బ్రాహ్మణులకు వర్తించే వివిధ పథకాలపై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా మొదటి విడతగా రూ.50కోట్లతో వివిధ సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని, అందులోభాగంగా జిల్లాలోని నిరుద్యోగులైన యువతీ, యువకులకు రుణాలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

దీపం కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోండి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్ని మండలాల్లో దీపం పథకం పొందని వారు, సిలిండర్లు లేని వారు దీపం కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి మోహన్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 37,266 దీపం కనెక్షన్లు మిగిలి ఉన్నాయని, వీటన్నింటినీ ఆయా మండలాల తహసీల్దార్లకు పంపినట్లు చెప్పారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు రేషన్, ఆధార్, సెల్‌నంబర్, బ్యాంకు పాస్‌బుక్‌ల జిరాక్స్‌లను పొందుపర్చి ఆయా మండల తహసీల్దార్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

ఊర్కొండ: విధులకు సరిగా హాజరు కాని ఓ ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు పడింది. ఊర్కొండ మండలపరిధిలోని రాచాలపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రామకృష్ణ కొన్ని నెలలుగా పాఠశాలకు సరిగా రావడం లేదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టార్ పరిశీలించి, అనుమతి లేకుండా పాఠశాలకు హాజరుకాకపోవడాన్ని గమనించి, ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు.

'మిషన్' చకచకా


బిజినేపల్లి మండలం వట్టెం సమీపంలో ఉన్న పైపుల తయారీ కేంద్రంలో తరలించడానికి సిద్ధంగా ఉన్న పైపులు

సాక్షి, నాగర్‌కర్నూల్: ప్రతిఇంటికి సురక్షిత మంచినీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు జిల్లావ్యాప్తంగా వేగవంతంగా కొనసాగుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 752 జనావాస ప్రాంతాలకు సాగునీరు అందించే లక్ష్యంతో జరుగుతున్న భగీరథ పనులు దాదాపు 90శాతం పూర్తికావచ్చాయి. ఇందుకోసం రెండు వేల కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం చేపట్టారు. 549ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు 348ట్యాంకుల నిర్మాణం ప్రారంభమైంది. వీటిలో 241 ట్యాంకుల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. డిసెంబర్ చివరి నాటికి ఇంటింటికి తాగునీరు అందించాల్సి ఉన్నా.. జిల్లా యంత్రాంగం నెలరోజులు ముందుగా పనులు పూర్తి చేయించేందుకు చురుగ్గా వ్యవహరిస్తోంది.

బ్యూషన్ లైన్ల నిర్మాణమూ చురుకుగా సాగుతోంది. మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో జిల్లాలోని బిజినేపల్లి కేంద్రంగా రెండు మార్గాల్లో మిషన్ భగీరథ పైపులైన్ల పనులు వేగం పుంజుకున్నాయి. ఎల్లూరు, గుడిపల్లి రిజర్వాయర్ల నుంచి బిజినేపల్లి వరకు మిషన్ భగీరథ పైపులైన్ల పనులు పూర్తి కావచ్చాయి. పైపులు వివిధ డయామీటర్లలో డిజైన్ చేశారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో డిజైన్ పైపులైన్లను అమర్చుతున్నారు. గుడిపల్లి నుంచి బిజినేపల్లి వరకు 23కిలోమీటర్ల మేర కృష్ణాజలాలు తరలించేందుకు 1.8 డయామీటర్ పైపులైన్ల నిర్మాణం ఈపాటికే పూర్తయింది. ఇక్కడి నుంచి మంగనూర్-మహబూబ్‌నగర్ మీదుగా మన్యంకొండ వరకు, బిజినేపల్లి నుంచి జడ్చర్ల వరకు రెండు మార్గాల్లో పైపులైన్ పనులు చివరిదశకు చేరుకున్నాయి. బిజినేపల్లి నుంచి భూత్పూర్ వరకు మరో రూట్లో 1.4డయామీటర్, భూత్పూర్ నుంచి రాంరెడ్డిగూడెం వరకు 1.2డయామీటర్, రాంరెడ్డి గూడెం నుంచి మన్యంకొండ వరకు 1.1 డయామీటర్ పైపులైన్లను వేశారు. ఈ మార్గంలో 8.5కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణ పనులు ఇంకా పూర్తికాలేదు. అలాగే బిజినేపల్లి నుంచి జడ్చర్ల వరకు 1.4డయామీటర్ పైపులను వేశారు. దాదాపు 24 కిలోమీటర్లు పైపులైన్ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ మార్గంలో పది కిలోమీటర్లు పైపులైన్ పనులు జరగాల్సి ఉంది. అలాగే గుడిపల్లి నుంచి బిజినేపల్లి వరకు 23కిలోమీటర్ల పైపులైన్లలో కేవలం మూడు కిలోమీటర్లు మాత్రమే పైపులు బిగించాల్సి ఉంది. 2016 జూన్‌లో ప్రారంభమైన పనులు ఈ ఏడాది అక్టోబర్ చివరి నాటికి పూర్తికావాల్సి ఉంది. ఈ పనులు పూర్తయితే ప్రజలకు ఇంటింటికి తాగునీరు వచ్చే అవకాశం ఉంది.

అక్టోబర్‌లో పైప్‌లైన్ల నిర్మాణం పూర్తి..

జిల్లాలో కొనసాగుతున్న భగీరథ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న పైపులైన్ల నిర్మాణాన్ని ఈ ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేయనున్నారు. ఇప్పటికే పైపులైన్ల పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్రధాన పైపులైన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే డిస్ట్రి

నెలరోజుల్లో కొల్లాపూర్ ప్రాంతానికి..

కొల్లాపూర్ మండలంలోని 20కి జనావాస గ్రామాలకు మరో నెలరోజుల్లో తాగునీరు అందింది, ఈ పథకాన్ని ప్రారంభించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులపై ఒత్తిడి వస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇక్కడి ఎల్లూరు రిజర్వాయర్ నుంచి నీటిని తరలించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఇంటెక్‌వెల్, పంపుహౌజ్ నిర్మాణం చివరిదశకు చేరుకుంది. నవంబర్ నాటికి ఈ పథకాన్ని జిల్లాలో ప్రారంభించే దిశగా పనులు చేపడుతున్నారు. ప్రతి పౌరుడికి గ్రామస్థాయిలో వందలీటర్లు, మున్సిపాలిటీలో వారికి 135లీటర్ల శుద్ధ జలం అందించాలన్న లక్ష్యంతో ఈ పథకానికి రూ.6వేల కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఈ పథకం కాంట్రాక్టును తీసుకుని జిల్లాలోని బిజినేపల్లి వద్దే ఇందుకు అవసరమైన పైపుల తయారీకి ప్లాంటు నెలకొల్పింది. ఇనుప పలకలను ఇక్కడికి తరలించి, వాటిని పైపులుగా చుట్టి దానిపై సిమెంట్ అంటించి అవసరమైన చోట్లకు తరలిస్తున్నారు. ఈ పనులు చురుకుగా సాగుతున్నాయి.

నీలివిప్లవంపై నీలినీడలు

▶ మొదటి పేజీ తరువాయి

నీరు వస్తే చేపపిల్లలను వదలాలనే మత్స్యకారుల ఆశలకు గండిపడినట్లే. అయితే ఇటీవల కురిసిన వర్షాలు, గతేడాది కేఎల్ఐ ద్వారా వచ్చిన నీటితో కొంత రిజర్వాయర్లు, కొన్ని చెరువులు, కుంటల్లో నీరు నిల్వ ఉన్న వాటిలోనే చేపపిల్లలను వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

1.50కోట్ల చేపపిల్లలే లక్ష్యం..

గతేడాది పెద్ద చెరువుల్లోనే చేపపిల్లలను వదిలిన మత్స్య శాఖ ఈసారి గ్రామపంచాయతీ చెరువులతో పాటు జిల్లాలో ఐదు రిజర్వాయర్‌లలో కూడా చేప లను పెంచేందుకు సిద్ధమైంది. దీంతో ఈసారి చిన్న చెరువులకు చేపల పెంపకానికి ప్రోత్సాహం లభించనుంది. గతేడాది నాగర్‌కర్నూల్ జిల్లాలోని 89పెద్ద చెరువుల్లో 74.21 లక్షల చేపపిల్లలను రూ.58.55లక్షల వ్యయంతో చెరువుల్లో వదిలారు. అయితే ఈ యేడు జిల్లాలో పెద్ద చెరువులతో పాటు చిన్న చెరువుల్లో నూ చేపలు పెంచాలనే ఉద్దేశంతో మత్స్యశాఖ ఆధీ నంలో ఉన్న 131చెరువులతో పాటు జిల్లాలోని గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న 1210చెరువులు, కొల్లాపూర్ పరిధిలోని ఎల్లూరు, సింగోటం, జొన్నలబొగుడ, నాగర్‌కర్నూల్ పరిధిలోని గుడిపల్లి, అచ్చంపేట పరిధిలోని చంద్రసాగర్‌లలో చేపలు వేయాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ మేరకు ఇప్పటి వరకు టెండర్లు కూడా పూర్తయ్యాయి.

30శాతం కూడా కష్టమే

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ యేడు రూ.2కోట్ల వ్యయంతో 1.50 కోట్ల చేపపిల్లలను ఆయా చెరువులు, జలాశయాల్లో వదలాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం చెరువులతో పాటు ఐదు రిజర్వాయర్లను కూడా ఎంపిక చేశారు. అయితే నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాలలో మినహా మిగతా ఎక్కడా చెరువుల్లో నీరు ఉన్న దాఖలాలు లేవు. ఈ చెరువుల్లో కూడా గతేడాది కేఎల్ఐ ద్వారా వచ్చిన నీరు ఇంకా నిల్వ ఉన్నాయి. ప్రస్తుతం ఈరెండు నియోజకవర్గాలలో కలిపి 30చెరువుల, 30కుంటల్లో నీరు ఉండడంతో ఇందులో 30లక్షల చేపపిల్లలు వేసేందుకు అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో గుర్తించిన ఐదు రిజర్వాయర్లలో ఎల్లూరు, జొన్నలబొగుడ, సింగోటం, గుడిపల్లిలో మాత్రమే నీరు అందుబాటులో ఉన్నాయి. ఈ నాలుగింటిలో 13లక్షల చేప పిల్లలు వదిలేందుకు వీలున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కేఎల్ఐ పైనే ఆశలు

జిల్లాలో వర్షాలు అనుకున్న స్థాయిలో పడకపోవడంతో చెరువుల కుంటలు ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. చేపపిల్లలను వదిలేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నా నీరు లేకపోవడంతో నీరు ఉన్న చెరువుల్లో వదిలేందుకు సిద్ధమవుతున్నారు. మరో వారం రోజుల్లో ఈ చేప పిల్లలను చెరువుల్లో, రిజర్వాయర్లలో వదలనున్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ఇక కేఎల్ఐని నమ్ముకోవాల్సి వస్తుంది. కేఎల్ఐ పరిధిలోని రిజర్వాయర్లలోకి నీరు చేరితే వాటి నుంచి చెరువులను నింపే అవకాశం ఉంటుంది. కృష్ణానదిలో కూడా నీరులేకపోవడంతో ఈ యేడు చేపల పెంపకం అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చనేది మింగుడుపడని నిజం.

ఐక్యమత్యంతో హక్కులు సాధించుకోవాలి

గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరిరావు గౌడ్

కందనూలు: గౌడ సామాజిక వర్గం రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర వహించినప్పుడే మన హక్కులను మనం సాధించుకోవచ్చు అని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరిరావు గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వెలుమ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో తగిన గుర్తింపు లేక వివక్షకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. ఐక్యమత్యం లేకపోవడం వలన అట్టడుగున ఉన్న గౌడ కులస్తులు ఇంకా దిగజారిపోయే ప్రమాదముందన్నారు. మనం అన్ని రంగాల్లో రాణిస్తున్నా.. రాజకీయాల్లో రాణించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాణించాలని పిలుపునిచ్చారు. అప్పుడే మన హక్కులను మనం కాపాడుకుని భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజుగౌడ్, రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, శరత్‌బాబు గౌడ్, రమేష్‌గౌడ్, బాలస్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరిరావు గౌడ్

ప్లీజ్.. మమ్మల్ని క్షమించండి..!

'అమ్మా నాన్న.. నన్ను క్షమించండి.. నేను తప్పు చేశాను. మీరు నాకోసం ఎంతో చేశారు. కానీ నేను మీకు ఏమీ చేయలేకపోయాను. ఉమా(భార్య) ..ఉత్తేజ్‌ను బాగా చూసుకో.. మంచిగా చదివించు.. నీవు కూడా నన్ను మన్నించు'.. అని ఓ యువకుడు సూసైడ్ నోట్‌రాసి తాను ప్రేమించిన యువతితో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



చెట్టుకు వేలాడుతున్న మృతదేహాలు

ప్రేమికుల బలవన్మరణం

- చెట్టుకు ఉరివేసుకుని తనువు చాలించిన యువతీయువకులు
- యువకుడికి గతంలోనే వివాహం

తిమ్మాజిపేట(నాగర్‌కర్నూల్): నాగర్‌కర్నూల్ జిల్లా ఇప్పలపల్లి గ్రామ శివారులోని ఓ చెట్టుకు యువతీ యువకుడు ఉరివేసుకున్న సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన నాగరాజు(25)కు అదే గ్రామానికి చెందిన ఉమతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఓ కుమారుడు ఉన్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన యువతి శృతి(19)తో నాగరాజు ప్రేమలో పడ్డాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడు. అయితే ఇరువురి కులాలు ఒకటే అయినా వరుస కుదరకపోవడంతో కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తంచేశారు.

ఇదీ విషయం..

నాగరాజు తూడుకుర్తి గ్రామంలోనే ఉంటూ మెడికల్ షాపు నిర్వహించేవాడు. ఐదు నెలల క్రితం హైదరాబాద్‌కు వెళ్లిన ఇతనికి శృతి పరిచయమైంది. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. విషయాన్ని నాగరాజు తన భార్యతోపాటు ఇరువురి కుటుంబ సభ్యులకు తెలిపాడు. శృతి సోదరి వరుస కావడంతో వారు నిరాకరించారు. కలిసి బతకలేని వారు చావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయారు. వారికోసం ఇద్దరి కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు.

ఇప్పలపల్లి శివారులో మృతదేహాలు..

బుధవారం తిమ్మాజీపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చిన వారిద్దరు అక్కడే పొలంలో చెట్టుకు ఉరి వేసుకున్నారు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేక పోవడంతో విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అటుగా వెళ్తున్న రైతులు గమనించి పోలీసులకు సమాచారం చేరవేశారు. వారివద్ద ఉన్న ఆధారాలను సేకరించిన పోలీసులు సంఘటన గురించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి పంపించారు. ఈ సంఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

తండ్రి మందలించాడని కొడుకు..



మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

గద్వాల క్రైం: బుద్ధిగా చదువుకో నాయనా.. అని తండ్రి కాస్త మందలించాడు.. అంతే క్షణికావేశానికి లోనైన ఓ కుమారుడు తనువు చాలించి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడు. ఈ సంఘటన బుధవారం గద్వాల పట్టణంలో చోటు చేసుకుంది.. వివరాలిలా ఉన్నాయి.. గద్వాల పట్టణం వేణు కాలనీలో నివాసముంటున్న మహేష్, ప్రణీత దంపతులకు ఇద్దకు కుమారులు. పెద్ద కుమారుడు గోపికృష్ణ (23) బెంగళూర్‌లోని రాయ్ టెక్నాలజీ యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అయితే గత వారం కళాశాలకు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. సెలవులు పూర్తయినా వెళ్లకపోవడంతో తండ్రికి అనుమానం వచ్చింది. వెళ్లమని పలుమార్లు చెప్పినా వినలేదు. నేను చదువుకోనని తెగేసి చెప్పడంతో తండ్రి గట్టిగా మందలించాడు. కలత చెందిన మహేష్ బుధవారం తెల్లవారుజామున తన గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకున్నాడు. రోజులాగే మార్నింగ్ వాక్‌కు వెళ్లి వచ్చిన తండ్రి నిద్ర లేపేందుకు పిలువగా ఎంతటికీ తలుపు తీయలేదు. దీంతో కిటికీ తలుపు తీసి చూడగా కుమారుడు ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించాడు. వెంటనే 108లో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు.



గోపికృష్ణ (ఫైల్)

తల్లడిల్లిన తల్లిదండ్రులు

చేతికొచ్చిన కొడుకు తనువు చాలించడంతో తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. చదువుకోమని చెబితే ఇంత పనిచేశావా.. అంటూ ఆస్పత్రి ప్రాంగణంలో కన్నీటి పర్యంతమవుతూ తల్లడిల్లిపోయారు. ఆ రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. విషయం తెలుసుకున్న బంధువులు, స్నేహితులు, స్థానికులు అక్కడికి చేరుకొని ఓదార్చారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పాము కాటుకు వ్యక్తి మృతి



మృతుడు దుబ్బ రాంరెడ్డి

కోయిల్‌కొండ(దేవరకద్ర): మండల పరిధిలోని కోత్లాబాద్ గ్రామానికి చెందిన దుబ్బ రాంరెడ్డి (35) పాముకాటుతో మృతిచెందాడు. రోజులాగే మంగళవారం రాత్రి పొలానికి వెళ్లగా అక్కడ పాము కాటువేసింది. అది గమనించకపోవడంతో బుధవారం ఉదయం వరకు విషం శరీరమంతా పాకింది. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆలస్యంగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రాంరెడ్డి ప్రాణాలు వదిలాడు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదుచేసినట్టు ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత



పట్టుబడిన రేషన్ బియ్యం

నారాయణపేట: పట్టణంలోని పాతగంజ్‌ను అడ్డాగా మార్చుకొని కొంత కాలంగా సాగిస్తున్న రేషన్ బియ్యం దందాను చెక్‌పెట్టారు సివిల్‌సప్లయి అధికారులు. కొందరు దళారులు వ్యాపారులుగా అవతారమెత్తి రేషన్‌బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసి కర్ణాటకలో అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దామరగిద్ద మండలానికి చెందిన నారాయణ, నర్సింహులు బియ్యం కొనుగోలు చేస్తూ పట్టుబడ్డారు. వారినుంచి 28 బస్తాలను స్వాధీనం చేసుకుని సివిల్ సప్లయ్ గోదాంకు పంపించారు. అనంతరం వాహనం సిజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పేదల ఆకలి తీర్చడానికి పంపిణీ చేస్తున్న బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వారు ఎంతటివారైనా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా సివిల్ సప్లయి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డీ విశ్వనాథం తెలిపారు. ప్రజలు సమాచారం అందిస్తే పట్టుకుంటామన్నారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాములు, వేణుగోపాల్, పాష ఉన్నారు.

కోడి పందేల స్థావరాలపై దాడులు



పోలీసుల అదుపులో ఉన్న పందెం రాయుళ్లు

ఆత్మకూర్: కోడి పందేల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఆత్మకూర్ మండల పరిధిలోని మోట్లంపల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి కోళ్ల పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం అందింది. దీంతో ఎస్‌ఐ రాజు నేతృత్వంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12మంది యువకులతోపాటు, 12 పుంజులను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి రూ.11,800 నగదు, 8బైకులు, ఒక ఆటో, 12 సెల్‌ఫోన్లు, 20 కత్తులు, స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

ఎద్దు పొడవడంతో యువకుడి మృతి



పంతిగి వెంకటేష్ (ఫైల్)

కృష్ణా(మాగనూర్): మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన పంతిగి ఆంజనేయులు(27) మంగళవారం సాయంత్రం పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా ఎదురుపడిన ఎద్దు పొడిచింది. తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కుటుంబ సభ్యులు రాయచూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేసిన డాక్టర్లు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అక్కడినుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా రాత్రి మార్గమధ్యంలోనే చనిపోయాడు. మృతునికి భార్య లక్ష్మీతో పాటు ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. కొన్నిరోజులుగా టీఆర్‌ఎస్ కార్యకర్తగా పనిచేస్తుండటంతో ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ముగ్గురిని మింగిన కరెంట్

- వేర్వేరుచోట్ల విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి
- మరోచోట యువకుడు



శ్రీనువాసులు మృతదేహం

గోపాల్‌పేట(వనపర్తి): బోనాల పండగ వేళ ఓ విషాదం చోటుచేసుకుంది. వరి పంటకు నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు వదిలాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి రేవల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన కావలి శ్రీనువాసులు(48) అనే రైతు ఖరీఫ్‌లో రెండెకరాల్లో మొక్కజొన్న, బోరు కింద ఎకరన్నర వరి పంటను సాగు చేశాడు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి గ్రామంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నాడు. రాత్రి భోజనం చేసిన అనంతరం శ్రీనువాసులు పక్క పొలం రైతు శేఖర్‌రెడ్డితో కలిసి పొలానికి వెళ్లాడు. బోరు ఆన్ చేసి వస్తానని శేఖర్‌రెడ్డితో చెప్పి వెళ్లిన శ్రీనువాసులు ఎంతకీరాలేదు. కాసేపటి తర్వాత అక్కడికి వెళ్లి చూడగా విగతజీవిగా పడి ఉన్నాడు. బోరు పనిచేయకపోవడంతో పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఫ్యూజులు సరిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గమనించిన తోటి రైతు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశాడు. బుధవారం ఉదయం మృతుడి భార్య ఇందిరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్‌ఐ సురేష్ సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు మొదలెట్టారు. ఇదిలాఉండగా మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

జమిస్తాపూర్‌లో మరో రైతు..

మహబూబ్‌నగర్ క్రైం: జమిస్తాపూర్ గ్రామానికి చెందిన వెంకట్రాములు(60) అనే రైతు బుధవారం రాత్రి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజులు సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురై చనిపోయాడు. తనకున్న ఎనిమిది ఎకరాల పొలంలో వివిధ పంటలు వేసాడు. రోజువారిగా పంటకు నీళ్లు పారించడానికి వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజులు ఎగిరిపోవడం గమనించాడు. వాటిని సరిచేస్తుండగా ప్రమాదం జరిగింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య లక్ష్మమ్మ, నలుగురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది. సంఘటన స్థలంలో వారి రోదనలను ఎవరూ ఆపలేకపోయారు.

మల్కాపురంలో యువకుడు



శ్రీశైలం (ఫైల్)

కోయిల్‌కొండ(దేవరకద్ర): మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం(20) అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంలో మృతిచెందాడు. రోజులాగే పశువులను మేపడానికి గ్రామ శివారులోకి వెళ్లాడు. వాటిని నీళ్లు తాపేందుకు పక్కనే ఉన్న వెంకటయ్య పొలంలో ఉన్న బోరు మోటారును ఆన్ చేయడానికి ప్రయత్నించాడు. విద్యుత్ వైర్లు తగిలి శ్రీశైలం అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్టు ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

టెన్నికాయిట్ పోటీలకు విద్యార్థుల ఎంపిక


సత్తయ్య


పల్లవి

కోస్గి(నారాయణపేట): జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండలంలోని గుండుమాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక య్యారు. ఈనెల 22న జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపికల్లో సత్తయ్య, పల్లవి తమ ప్రతిభను చాటి ఎంపిక య్యారు. ఈ మేరకు బుధవారం పీఈటీ అనంతసేన్, హెచ్ఎం వెంకట్రాముడు, ఉపాధ్యాయులు అభినందించారు. అండర్–17 విభాగంలో జిల్లా జట్టు తరుపున పోటీపడతారని తెలిపారు.

స్పోర్ట్స్

జిల్లాస్థాయి క్రీడలకు 74 మంది ఎంపిక


పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ రామారావు

బల్మూర్: మండలం నుంచి జిల్లా స్థాయి క్రీడలకు 74 మంది విద్యార్థులు ఎంపికై నట్టు ఎంఈఓ రామారావు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల క్రీడా మైదానం లో బుధవారం కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాల నుంచి 120 మంది పాల్గొనగా ప్రతిభ కనబరిచిన 74 మంది విద్యా ర్థులను జిల్లా పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికలో పర్యవేక్షకులు రవీందర్, పీడీ మణి, పీఈటీలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అంతరాయం

- ఆంధ్రాబ్యాంకు ఎదుట గంటల తరబడి నిరీక్షణ
- అవస్థలు పడిన రైతులు, ఖాతాదారులు


బ్యాంకు ఎదుట వృద్ధుల క్యూ


పడిగాపులు కాస్తున్న రైతులు

నారాయణపేట: ఆంధ్రా బ్యాంకులో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో బుధవారం పట్టణ బ్యాంకునకు వచ్చిన రైతులు, ఖాతాదారులు అవస్థ లు పడ్డారు. మంగళవారంరోజు ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు తెరుచు కోలేదు. యథావిధిగా బుధవారం ఉదయం 10.30 గంటలకు బ్యాంకు తాళాలు తీయగా ఆ సమయం కంటే ముందే రైతులు, వ్యాపారులు, ఖాతా దారులు బ్యాంకుకు చేరుకున్నారు. ఆన్‌లైన్‌లో సాంకేతిక సమస్య తలెత్త డంతో సర్వర్ ఆన్ కాలేదు. దీంతో మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆగాల్సిందేనంటూ బ్యాంకు అధికారు లు నోటీసు బోర్డు పెట్టేశారు. 12.30 గంటలు దాటినా సమస్య పరిష్కారం కాకపోవడంతో 2 గంటల పాటు ని రీక్షించిన రైతులు, ఖాతాదారులు అస హనం వ్యక్తం చేశారు. ఈ రెండు రోజుల్లో పనులు కాకపోతే మళ్లీ 25న వినాయక చవితి, 26న నెల చివరి శనివారం మరునాడు ఆదివారం ఇలా మరో మూడురోజుల పాటు వరుసగా సెలవులు వస్తుండటంతో పనులు పెండింగులో పడిన ఖాతాదారులు ఆందోళనకు గురయ్యారు. బ్యాంకు రుణాలను రెన్యూవల్ చేసుకు నేందుకు వచ్చిన రైతులు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి బ్యాంకు ఎదుట క్యూలో నిలబడి ఇబ్బంది పడాల్సి వచ్చింది.

15 రోజులుగా తిరుగుతున్నా



బ్యాంకులో రుణం తీసుకునేందుకు 15 రోజులుగా తిరు గుతున్నా. సారోళ్లు అప్పుడు.. ఇప్పుడని తిప్పుతుండ్రు. లోన్‌కోసం కావాల్సిన కాగితాలు అన్ని తెచ్చినా. ఈ రోజు ఏకంగా పెద్ద బోర్డే పెట్టిండ్రు.

– వెంకటప్ప, రైతు, అమ్మిరెడ్డిపల్లి, నారాయణపేట మండలం

రాష్ట్రస్థాయి క్రీడలకు కోడ్గల్ విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జడ్చర్ల టౌన్: జిల్లా కేంద్రంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల ఎంపికల్లో త్రోబాల్, నెట్‌బాల్‌లో జడ్చర్ల మండలం కోడ్గల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికై నట్లు పీఈటీ శంకర్ నాయక్ తెలిపారు. అండర్ 14 విభాగంలో త్రోబాల్‌లో మౌనిక, అభిలాష్, అండర్–17వి భాగంలో మౌనిక, కృష్ణవేణి, మహేష్‌లు ఎంపికయ్యారని పేర్కొన్నారు. అలాగే నెట్ బాల్ అండర్ –14 విభాగంలో జ్యోతి, అండర్ 17 విభాగంలో మహేశ్వరి ఎంపికయ్యారని తెలిపారు. ఈ మేరకు బుధవారం విద్యార్థులను పాఠశాలలో ఉపాధ్యాయులు సన్మానించారు.

త్రోబాల్ పోటీలకు తిర్మలాపూర్ విద్యార్థులు

రాజాపూర్(జడ్చర్ల): అంతర్‌జిల్లా త్రోబాల్ పోటీలకు మండల పరిధిలోని తిర్మలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై నట్లు హెచ్ఎం శ్రీనాథశర్మ తెలిపారు. రాహుల్, స్వప్న, యాస్మిన్‌ల తోపాటు మమత టెన్నికాయిట్‌లో జోనల్ లెవల్ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా పీఈటీ నర్సింహు లు, సర్పంచ్ రామకృష్ణగౌడ్ విద్యార్థులను అభినందించారు.

చకచకా రైల్వే డబుల్‌లైన్ పనులు


రాజాపూర్‌వద్ద రోడ్డు పనులు చేస్తున్న కార్మికులు

రాజాపూర్(జ డ్చర్ల): ఉందాన గర్–మహబ ూబ్‌నగర్ వరకు మంజూరైన రైల్వే డబుల్‌లైన్ పనులు చకచకా సాగుతు న్నాయి. గత నెల రాజాపూర్ రైల్వేస్టేషన్ నుంచి పనులు ప్రారంభించిన రైల్వే కాంట్రాక్టర్ మొదట ఉన్న రైల్వే లైన్ పక్కనే అదనంగా మరో లైన్ వేసేందుకు మట్టి పనులను ప్రారంభించాడు. ప్రస్తుతం రాజాపూర్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం లోకల్ ట్రేన్‌లు మాత్రమే ఆగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే అన్ని రైళ్లు ఆగి ప్రయాణికుల ఇబ్బందు లు తీరుతాయి.

పేద విద్యార్థికి చేయూత

దత్తత తీసుకున్న స్పెయిన్ దేశస్తులు


స్పెయిన్ మహిళను సన్మానిస్తున్న విద్యార్థి

బల్మూర్(అచ్చంపేట): పేద కుటుంబానికి చెందిన ఓ విద్యార్థిని ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో స్పెయిన్ దేశస్తులు దత్తత తీసు కుంది. బుధవారం అనంతవరం గ్రామానికి చెందిన ఎల్లస్వామి, లక్ష్మమ్మల కుమారుడు చర ణ్ స్థానిక పాఠశాలలో 4వ తరగతి చదువుతు న్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో గత వేసవిలో ని ర్వహించిన ప్రతిభ పరీక్షలో చరణ్ ప్రతిభ చూ పాడు. ఈ విషయం తెలుసుకున్న స్పెయిన్ దేశా నికి చెందిన మారియప్ప ఉల్లాన, రోషియాలు బుధవారం ఆర్‌డీటీ వారితో కలిసి గ్రామానికి చేరుకున్నారు. పాఠశాలలో విద్యారిని కలిసి వా రి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో చరణ్‌ను దత్తత తీసుకుంటున్నారు. చరణ్‌ను ప్ర యోజకుడిగా చేసేవరకు అయ్యే ఖర్చులన్నీ తా మే భరిస్తామని ప్రకటించారు. దీంతో గ్రామస్తు లు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు వా రికి అభినంధనలు తెలిపుతూ సన్మానించారు. ఆర్ డీటీ ఏరియా కో–ఆర్డినేటర్ సుధాకర్, హేమ, హెచ్ఎం యాదగిరిరావు పాల్గొన్నారు.

మల్దెలబండలో జపాన్ బృందం పర్యటన

బాల కార్మిక వ్యవస్థపై సర్వే

మల్దకల్(గద్వాల): బాల కార్మిక వ్యవస్థ నిర్మూల నపై మండలంలోని మద్దెలబండ గ్రామంలో బుధ వారం జపాన్ దేశ బృందం పర్యటించింది. యూకాకో, మసాకా ఓకామొట్టో, టేటాసూయ, ఖాజుయొసాట్టో, అతుసుని ఆరోట, అసమాయ, తాయానాజ్జ తదితరులు గ్రామంలో పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఎంతమంది బాల కార్మికులు పత్తి పొలాల్లో పనిచేస్తున్నారు.. బడి మానేసి పొలాల్లో పనిచేయడానికి గల కారణాలు.. వారి కుటుంబాల స్థితిగతులపై అధ్యయనం చేశారు. బడిఈడు పిల్లలతో పొలం పనులు చేయించుకోవడం నేరమైనప్పటికీ తప్పని పరిస్థితు ల్లో తల్లిదండ్రులు పనులకు పంపిస్తున్నట్లు గ్రామ పెద్దలు వివరించారు. పిల్లల చదువుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉచిత విద్యను అంది స్తోందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని బృందం సభ్యులు సూచించారు. వారివెంట సర్ప ంచు తిమ్మప్ప, ఎంపీటీసీ నర్సింహులు, స్పీడ్ సంస్థ నిర్వాహకుడు రవిప్రకాష్ పాల్గొన్నారు.

వేలాడుతున్న యమపాశాలు..



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: మూడు నెలల క్రితం విద్యుత్‌షాక్‌కు గురై 12 మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. విద్యుత్ తీగలను సరిచేయడంలో అధికారులు అలసత్వం వీడటంలేదు. వైర్లను సరిచేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

రామన్‌పాడ్ రానంటోంది!



గౌరెడ్డిపల్లిలో ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న సంపు

- పనులు పూర్తయి ఏళ్లయినా అందని నీళ్లు
- అధికారుల నిర్లక్ష్యమే కారణం

తెలకపల్లి: రామన్‌పాడ్ నీటి సరఫరా కాక మండల ప్రజలు నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2004సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన రామన్‌పాడ్ నీటి పథకం పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా.. జనాలకు అందడంలేదు. ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి మీదుగా గోపాల్‌పేట, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, లింగాల, అచ్చంపేట తదితర ప్రాంతాలకు రామన్‌పాడ్ నీటిని అందించేందుకు 15ఏళ్ల క్రితం రామన్‌పాడ్ పైపులైన్ పనులను ప్రారంభించారు. నత్తనడకన సాగిన రామన్‌పాడ్ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఏ గ్రామానికీ పూర్తిస్థాయిలో నీరందలేదు.

ఇదీపరిస్థితి..

మండలంలోని అనంతసాగర్, చిన్నముద్దునూర్, బండపల్లి, దాసుపల్లి, కారువంగ, తెలకపల్లి, రాకొండ, రాంరెడ్డిపల్లికి మూడేళ్ల క్రితం నామమాత్రంగా 15రోజులకోసారి వచ్చేవి. అయినా నాగర్‌కర్నూల్ నుంచి తెలకపల్లికి వచ్చేసరికి అనేకచోట్ల లీకేజీల వల్ల కలుషితమయ్యేది. ఒకచోట సరిచేస్తే మరోచోట లీకవడంతో ఏనాడూ సక్రమంగా అందలేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఏడాది నుంచి అసలు నీళ్లు రావడమే బందయ్యాయి. జమిస్తాపూర్ వద్ద, అనంతసాగర్ వాగులో, కారవంగ, చిన్నముద్దునూరు, దాసుపల్లి తదితర గ్రామాల్లో నీరు కలుషితం అయ్యాయి. రూ.6కోట్ల 30లక్షలతో పైపులైన్లతోపాటు లింగాల, అచ్చంపేట వెళ్లేందుకు గౌరెడ్డిపల్లి వద్ద అండర్‌గ్రౌండ్ సంపుతోపాటు విద్యుత్ సరఫరా అయ్యేందుకు ఏర్పాట్లు చేశారు. గట్టుతుమ్మెన్ వద్ద కూడా సంపు ఏర్పాటు చేశారు. గౌరెడ్డిపల్లి సంపు నుంచి గోలగుండం, లక్నారం మీదుగా లింగాల మండలంలోని కోమటికుంట, రాంపూర్ తదితర గ్రామాలకు సరఫరా కావాల్సి ఉంది. రాంపూర్ వద్ద ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ఐదేళ్ల నుంచి ఇప్పటి వరకు ఏ గ్రామానికి నీరు సరఫరా కావడం లేదు. రామన్‌పాడ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితంలేదు. నాగర్‌కర్నూల్ అధికారులను అడిగితే తమ పరిధిలో లేదని, అచ్చంపేట కిందికి వస్తుందని చెబుతున్నారు. అచ్చంపేట వారిని అడిగితే నాగర్‌కర్నూల్ డివిజన్ కిందికి వస్తుందని.. ఇలా ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ పథకం సవ్యంగా సాగడంలేదన్నారు.

ఐదేళ్లయినా చుక్క నీరు రాలేదు



అయిదేళ్ల క్రితం గౌరెడ్డిపల్లిలో సంపును వేసి గౌరెడ్డిపల్లి, గోలగుండం, లక్నారం మీదుగా లింగాల మండలానికి నీరు సరఫరా కావాల్సి ఉంది. ఇప్పటి వరకు నీరు చేరలేదు.

– బాలగౌడ్, సర్పంచ్, గౌరెడ్డిపల్లి

లీకేజీలను సరిచేస్తున్నాం

రెండు, మూడేళ్ల నుంచి పైపులైన్ల లీకేజీల వల్ల ఆయా గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. ప్రపంచ బ్యాంకు రూ.50లక్షలు మంజూరు చేశారు. గౌరెడ్డిపల్లి నుంచి రాంపూర్ వరకు లీకేజీలను సరిచేస్తున్నాం.

– హేమలత, డీఈ, అచ్చంపేట

న్యూస్ బాక్స్

ముగిసిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

నాగర్‌కర్నూల్: వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న నులిపుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా లట్టుపల్లి ఆరోగ్యకేంద్రం పరిధిలో కార్యక్రమం విజయవంతమైనట్లు వైద్యాధికారి శరత్‌చంద్ర బుధవారం ఓ ప్రకటలో తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో నాలుగు గ్రామాలు, 27తండాలు, 17 అంగన్‌వాడీ కేంద్రాలు, 27 పాఠశాలలో 3639 మంది చిన్నారులకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

మేడిపూర్‌లో ఘనంగా బోనాలు

తాడూరు: మేడిపూర్‌లో పోచమ్మ ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించుకున్నారు. శ్రావణమాసం ముగిసిన తర్వాత ప్రత్యేకంగా బోనాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. ఊరి బయట ఆలయం వరకు బోనాలతో ర్యాలీగా వెళ్లారు.

జాతీయ సదస్సుకు తరలిరండి

తెలకపల్లి: హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 27, 28 తేదీలలో నిర్వహించనున్న జాతీయ సెమినార్ జయప్రదం చేయాలని కేవీపీఎస్ మండల నాయకులు ఉస్సేన్, చింతశ్రీను బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దఎత్తున సదస్సుకు హాజరుకావాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నాగర్‌కర్నూల్: పట్టణంలోని 13వ వార్డుకు చెందిన లబ్ధిదారుడికి మంజూరైన సీఎం రిలీప్ ఫండ్ చెక్కును బుధవారం టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి అందజేశారు. 13వ వార్డుకు చెందిన శ్రీనివాసులుకు అనారోగ్యకారనాల దృష్ట్యా దరఖాస్తు చేసుకోగా రూ.30వేలు మంజూరయ్యాయి. కౌన్సిలర్ కల్పన, టీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్‌గౌడ్, సుబ్బారెడ్డి, రమేష్‌గౌడ్, మాధవరెడ్డి, హన్మంత్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగత దినోత్సవం

నాగర్‌కర్నూల్: బిజినేపల్లి మండలం పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులు స్వాగత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

తెలకపల్లి: విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని మానిటరింగ్ అధికారులు అన్నారు. గౌరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలతోపాటు గట్టురాయిపాకుల, గౌతంపల్లి, అనంతసాగర్‌ను అధికారులు సందర్శించి తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, లెక్కలపై అవగాహన ఉండాలని సూచించారు. ఎంఈటీ అమలు చేస్తున్న విధానం, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి అందరిపై ప్రత్యేక దృష్టివహించాలని సూచించారు. అనంతరం ఆయా పాఠశాల్లోని రికార్డులను పరిశీలించారు. అధికారులు హైమద్, వెంకటేష్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల పుస్తకాల వితరణ

నాగర్‌కర్నూల్: బిజినేపల్లి మండలం పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలకు 1989–91 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షలకు చెందిన 35 పుస్తకాలు, బీరువాను కళాశాలకు బహూకరించారు. బుధవారం కళాశాలను సందర్శించిన పలువురు విద్యార్థులు ప్రిన్సిపల్ రాజేందర్‌సింగ్‌కు ఈ పుస్తకాలు, బీరువాను అందజేశారు. పూర్వ విద్యార్థులు వాసు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

తాడూరు: మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లిలో గతంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం తహసీల్దార్ చంద్రహేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించారు. మండలంలో 520ఇళ్లు ఏదశలో ఉన్నాయన్న వివరాలు పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. యాదిరెడ్డిపల్లిలో 27ఇళ్లను పరిశీలించామన్నారు.

టాయిలెట్స్ నిర్మాణానికి భూమిపూజ

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎండబెట్ల పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్‌లో భాగంగా వాసవీక్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో టాయిలెట్స్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ టాయిలెట్ల నిర్మాణాలకు రూ.25వేలు వెచ్చిస్తున్నామని, నిర్మాణాలు పూర్తయ్యాక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రమేష్, ప్రవీన్ కుమార్, పూర్ణిమ, మాధవి, చందు, రాఘవేందర్, హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న మహిళలు, బీజేపీ నాయకులు

కోర్టు తీర్పుపై ముస్లిం మహిళల హర్షం

తెలకపల్లి: తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు కొట్టివేయడంతో తెలకపల్లిలో ముస్లిం మహిళలు హర్షం వ్యక్తంచేశారు. బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో నెహ్రూ చౌరస్తాలో బీజేపీ నాయకులు, ముస్లిం, మైనార్టీ మహిళలు పెద్దఎత్తున జెండాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మహిళలు ర్యాలీ నిర్వహించారు. ముస్లిం మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు నస్రీన్‌బేగం, హైమా, సుల్తానా, రజియాబేగం, యాదయ్య, బాబా, లక్ష్మయ్య, శివ, మాధవ్, శ్రీను, హనుమాన్, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సన్నబియ్యమే పంపిణీ చేయాలి



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలలలో సన్నబియ్యంతో వడ్డిస్తున్నామని చెబుతున్నా.. ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదు. దొడ్డు బియ్యమే పంపిణీ చేస్తున్నారు. విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి టిఫిన్లు తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి సన్న బియ్యమే పంపిణీ చేయాలి.

– బంగారయ్య, నాగర్‌కర్నూల్

రోడ్డునిర్మాణం పూర్తి చేయండి



నాగర్‌కర్నూల్–సిర్సవాడ, పాపగల్ మీదుగా జడ్చర్లకు వేసే రోడ్డు అర్ధంతరంగా కంకరవేసి వదిలేశారు. ఎండబెట్ల నుంచి మా పొలాల్లోకి వెళ్లాంటే కూలీలతోపాటు మూగజీవాలు అనేక అవస్థలు పడుతున్నాయి. సంబందిత అధికారులు స్పందించి రోడ్డునిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి.

– సుల్తాన్, ఎండబెట్ల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
35.2°/23.8°

మహబూబ్‌నగర్ వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
32.7°/23.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్



పిచికారీ చేస్తున్నారా..?

- ఒక్కోపంటకు ఒక్కో విధానం
- జాగ్రత్తలు పాటించకుంటే పంటపై ప్రభావం
- అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ



కలుపుమొక్కల నివారణ మందులు పిచికారి చేస్తున్న రైతు

అయిజ(అలంపూర్): ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో వివిధ పంటల్లో కలుపు మొక్కలు మొలకెత్తాయి. కూలీల కొరత వల్ల రైతులు కలుపును నివారించలేకపోతున్నారు. సులువు పద్ధతిలో నివారించడానికి చాలామంది రైతులు కలుపు మందులను పిచికారి చేస్తుంటారు. అయితే కలుపు మందు వేసే పద్ధతి, ఏ కాలంలో ఎలా పిచికారి చేయాలనే విషయాలపై అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ రైతులకు పలు సూచనలు చేశారు.

పంట రకాలను బట్టి..

ప్రస్తుతం కొన్ని పంటలు 20 నుంచి 25 రోజుల వయసులో ఉన్నాయి. మరికొన్ని పంటలు 30 నుంచి 40 రోజుల దశలో ఉన్నాయి. కూలీల కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పంటల్లో కలుపు నివారణ మందులు పిచికారి చేసి నివారించుకోవచ్చు. అయితే పంటల రకాలనుబట్టి కలుపు నివారణ మందులను ఎంపిక చేసుకోవాలి.

మొక్కజొన్న: ఈ పంటలో వెడల్పాటా ఆకు, గడ్డిజాతి కలుపుమొక్కలు ఉన్నప్పుడు టెంబ్రోటియాన్ (లాడిస్) 110 మి.లీ. లేదా టోప్రామజోన్ (టంచర్) 30 మి.లీ. లేదా హెటో సల్ఫురాన్‌మిథైర్ (సెంప్రో) 30 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరం పంటలో పిచికారి చేసుకోవాలి.

పత్తి : ఈ పంటలో కలుపు మొక్కల నివారణకు పైరిథమోబాక్స్ సోడియం (పాట్‌వీడ్) 250 మి.లీ. లేదా క్విజలోపాస్ ఇథైల్ (టర్గాసూపర్) 400 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

వేరుశనగ : ఈ పంటలో కలుపు మొక్కలను నివారించేందుకు ఇమిజితాపైర్ 400 మి.లీ. మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. లేదా ఇమాజ్‌మాక్స్ మందును 40 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవచ్చు.

పెసర, మినుము : ఈ పంటల్లో కలుపు మొక్కలను నివారించుకునేందుకు ఇమిజితాపైర్ (పర్‌సూట్) 300 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. పొలంలో గడ్డి జాతి మొక్కలు మాత్రమే ఉంటే క్విజలోపాథ్ ఇథైల్ (టర్గా సూపర్) 400 మి.లీ. లేదా ప్రోపాక్విజాపాప్ (ఎజిల్) 250 మి.లీ.200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. కలుపు మొక్కలు 1 నుంచి 5 ఆకుల మధ్యలో ఉన్నప్పుడు మందులు పిచికారి చేస్తే ఫలితం ఉంటుంది.

అధికారి సలహా



మహ్మద్ ఖాద్రీ
ఏడీఏ, అలంపూర్

పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై తీర్మానం

ధన్వాడ(నారాయణపేట): ధన్వాడ సింగిల్ విండోలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి సమక్షంలో సభ్యులు తీర్మానం చేశారు. బుధవారం స్థానిక విండో కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే సకాలంలో రైతులకు వేరుశనగ అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రుణాలు, రికవరీపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు నారాయణగౌడ్, డైరెక్టర్‌లు సుదిప్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ రాంచంద్రయ్య, సీఈఓ వెంకట్రాములు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ




గులాబీరంగు పురుగును నిర్లక్ష్యం చేయొద్దు



పురుగులను పరిశీలిస్తున్న అధికారులు

మల్దకల్ : పత్తిపంటలో కనిపిస్తున్న గులాబీరంగు పురుగును రైతులు నిర్లక్ష్యం చేస్తే దిగుబడిపై ప్రభావం చూపుతుందని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పెద్దపల్లి గ్రామ సమీపంలో ఉన్న పత్తి పొలాలను జిల్లా అధికారి అశోక్‌వర్దన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారులు శ్రీలత, జయప్రకాష్‌లతో కలిసి పరిశీలించారు. పత్తి పంటకు గులాబి రంగు పురుగు ఆశించిందని, రైతులు సొంత నిర్ణయాలు తీసుకోకుండా అధికారులు చెప్పే నివారణ చర్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ పురుగుల ఉధృతి అధికంగా ఉండడంతో పూత దశలోనే పువ్వులు రాలిపోవడం, కాయలు పగలక నాసిరకం దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వాటి నివారణ కోసం రైతు ఎకరా పత్తి పంటకు 200లీటర్ల నీటిలో ఒక లీటర్ వేప నూనె కలిపి 30రోజుల వయస్సులో ఒకసారి, 65–75రోజులలో మరోసారి పంటకు పిచికారి చేస్తే పురుగులను నివారించవచ్చని సూచించారు. రైతులు ఈ పురుగు ఉధృతిని తెలుసుకోవడానికి ఎకరాకు 8నుంచి 10వరకు లింగాకర్షణ బుట్టలను పొలంలో నాలుగు అడుగుల ఎత్తులో అమర్చుకోవాలని, ఒక్కో బుట్టలో 8–10గులాబి పురుగులు సీతాకోకచిలుకలు పడినట్లయితే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని గమనించాలని రైతులకు సూచించారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	141	165

పసిప్రాయం.. గాయం!

- కుంగదీస్తున్న అవమానభారం
- వివాదాస్పదమవుతున్న ఉపాధ్యాయుల దండన
- ఓ విద్యార్థి ఆత్మహత్య.. గాయాలతో మరొకరి మృతి
- నెలవ్యవధిలో రెండు ఘటనలు



సాక్షి, వనపర్తి: ఆడిపాడే వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన పసిప్రాయం గాయపడుతోంది. తరగతి గదిలో ఉపాధ్యాయుడు కొట్టాడని.. బాల్యం మరింత కుంగిపోతోంది. ఉపాధ్యాయ వృత్తిని పవిత్రమైందిగాద భావిస్తారు. విద్యార్థులకు విద్యాబుద్ధ్లల నేర్పిస్తూ ప్రయోజకులుగా సమాజానికి అందించాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుంది. అలాంటి వారి వ్యవహారశైలి జిల్లాలో వరుసగా వివాదాలకు కారణమవుతోంది. నెల రోజుల వ్యవధిలో చోటుచేసుకున్న రెండు ఘటనలే ఇందుకు నిదర్శనం. ఇలాంటి కొన్ని ఉదంతాలు ప్రభు త్వ పా ఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులపై ప్రజల్లో నమ్మకం కోల్పోయేలా చేస్తున్నాయి.

చట్టం ఏంచెబుతోంది..

జువైనల్ యాక్టు (బాలల న్యాయచట్టం)సెక్షన్ 75ప్రకారం బాలబాలికల బాధ్యత, రక్షణ పాఠశాలల్లో ఉన్నప్పుడు ఉపాధ్యాయులు, ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులపై ఉంటుంది. పిల్లలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేసినా ఇతరులు ఎవరైనా ఇబ్బందులు పెట్టినా అడ్డుకోవాల్సిన బాధ్యత వారిదే. ఇదేచట్టం ప్రకారం పిల్లలను కొట్టినా, తిట్టినా పదేళ్ల జైలు శిక్షపడే అవకాశం ఉంది. అదేవిధంగా జువైనల్ యాక్టు 22, 23విద్యాహక్కు చట్టంప్రకారం పిల్లలపై దౌర్జన్యం చేసినా, వివక్షచూపినా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారు.

ఎన్నో మార్పులు

కాలానుగుణంగా విద్యార్థులను ఉపాధ్యాయులు దండిస్తున్న దాఖలాలు తగ్గిపోయాయి. సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయి. బాలబాలికలు కూడా ఆహారపు అలవాట్లు మారడంతో వారి మనోవికాసంలో మార్పులు సంభవించాయి. బాల్యదశలో పిల్లలు ఎవరైన కొట్టినా, తీవ్రంగా మందలించినా, నలుగురిలో అవమానపర్చినా మానసికంగా కుంగిపోతారని సైకాలజీ నిపుణులు చెబుతుంటారు. పసి మనస్సులపై టీవీలు, సినిమాలు, సామాజిక మాధ్యమాలు కూ డా తీవ్రప్రభావం చూపుతున్నాయి. అయినా కొందరు ఉపాధ్యాయులు మాత్రం పరిస్థితులకు అనుగుణంగా మారకుండా వివాదాలకు కారణమవుతున్నారు. బాలబాలికలకు భయం లేకుండా ఆనందం, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన బడిలో చదువు నేర్పించాలి. ఇప్పటికే చాలాప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో ప్రభుత్వం అనేక పాఠశాలలను మూసివేస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం పాఠశాలలపై నమ్మకం, విశ్వాసం కలిగించాలని పలువురు కోరుతున్నారు.

వివాదాలకు కారణమైన సంఘటనలు

- ఈనెల 17న శ్రీరంగాపూర్ మండలం శేరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆనంద్(8) అనే బాలుడు 3వ తరగతి చదువుతున్నాడు. తెలుగు పద్యం సరిగ్గా నేర్చుకురాలేదని ఉపాధ్యాయుడు కొట్టాడు. తీవ్రమనస్తాపానికి గురైన ఆ విద్యార్థి పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. కాలిన గాయాలతో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. టీచర్ తనను కొట్టడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డానని మరణ వాంగ్మూలంతో న్యాయమూర్తికి చెప్పాడు.
- అలాగే జూలై 10న ఖిల్లాఘనపురం ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న దండు మహేష్ అనే విద్యార్థిని పీఈటీ సుధీర్ ప్లాస్టిక్ పైపుతో కొట్టడంతో బాలుడి చేయివాపు వచ్చింది. చికిత్సకోసం నీలోఫర్ ఆస్పత్రికి తరలించగా, వారంరోజుల పాటు చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మహేష్ డెంగీ కారణంగా చనిపోయాడని ఉపాధ్యాయులు చెప్పాడం వివాదాస్పదమైంది.

బాలలను దండించడం నేరం



ఉపాధ్యాయులు విద్యార్థులను దండించడం, మందలించడం బాలల హక్కుల ప్రకారం నేరం. బాలబాలికలకు ప్రేమతో విద్యాబోధన చేయాలి. బట్టీ పట్టించి పద్యం, లెక్కలు నేర్పించేదాని కన్నా జ్ఞానం పెంపొందేలా విద్యాబోధన ఉండాలని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రతి వేసవి సెలవుల్లో అనుభవజ్ఞులైన సైకాలజిస్టుతో బాలబాలికలతో మెలగాల్సిన అంశంపై శిక్షణ ఇవ్వాలి. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలి. *– అచ్యుతారావు,* రాష్ట్ర బాలల హక్కుల సంఘం సభ్యులు

సున్నితంగా వ్యవహరించాలి



పాతకాలంలో విద్యార్థులపై కఠినంగా వ్యవహరిస్తేనే చదువు వస్తుందన్న నమ్మకం ఉండేది. కానీ మారుతున్న సమాజం, ఆధునికకాలంలో విద్యార్థులు చాలా సున్నిత మనస్సుతో ఉంటున్నారు. ఈ కాలంలో కూడా దండిస్తేనే చదువు వస్తుందన్నది అపోహ మాత్రమే. పిల్లలపై ఉపాధ్యాయులు ఎంతో సుతిమెత్తగా, సున్నితంగా వ్యవహరించాలి. *– వరలక్ష్మి,* గృహిణి, వనపర్తి

దండన సరికాదు



ఒకప్పుడు పిల్లలు చదవకపోతే దండించేవాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. కాలానుగుణంగా ఉపాధ్యాయులూ మారాల్సి వచ్చింది. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారు. 99 శాతం ప్రేమతోనే చదువు చెప్పాలి. అంతేతప్పా దండన అనేది ఉండకూడదు. *– మాందాపురం రాఘవరెడ్డి,* రిటైర్డ్ ఎంఈఓ

కుంగదీసిన అప్పులు

తిమ్మాయిపల్లి తండాలో రైతు ఆత్మహత్య



హర్యానాయక్ (ఫైల్)

అడ్డాకుల(దేవరకద్ర): అప్పులు పెరిగిపోవడంతో వాటిని ఎలా తీర్చాలనే దిగులుతో మండల పరిధిలోని తిమ్మాయిపల్లి తండాకు చెందిన రైతు హర్యానాయక్(51) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికున్న మూడెకరాల పొలంలో మొక్కజొన్న పంటలను సాగు చేశాడు. ఇంతకు ముందు వేసిన పంటలకు చేసిన అప్పులతోపాటు ఈ ఏడాది వేసిన అప్పులు తోడై ఎక్కువయ్యాయి. పంట దిగుబడి వస్తుందోలేదోననే భయంతోపాటు పాత అప్పులు ఎలా తీర్చాలని తరచూ మదన పడేవాడు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఇంటి వద్ద ఎవరు లేని చూసి పురుగుల మందు తాగాడు. కాసేపటి తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని అడ్డాకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స చేస్తుండగానే ప్రాణాలు వదిలాడు. హర్యానాయక్ మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య లక్ష్మి, నలుగురు కూతుళ్లు, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇదిలా ఉండగా బాధిత కుటుంబాన్ని బుధవారం న్యాయవాది మధుసూదన్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

కొత్తకోట: కుటుంబ కలహాలు భరించలేక పట్టణానికి చెందిన యశోద అనే మహిళ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మంగళవారం అర్ధరాత్రి ఇంట్లో చిన్నపాటి గొడవ జరిగింది. క్షణికావేశానికి లోనైన ఆమె ఇంట్లో ఉన్న కిరోసిన్ ఒంటిపై పోసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంటలు ఆర్పి చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

భూమికోసం అన్ననే హత్యచేసిన తమ్ముడు

హత్యకేసును ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రవీందర్‌రెడ్డి

మిడ్జిల్(జడ్చర్ల): మండల పరిధిలోని కొత్తూర్ గ్రామంలో ఈనెల 14న జరిగిన హత్యను పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించారు. కేవలం 11 గుంటల భూమికోసం రక్తం పంచుకుని పుట్టిన అన్నను తమ్ముడు కడతేర్చినట్టు గుర్తించారు. బుధవారం జడ్చర్ల సీఐ రవీందర్‌రెడ్డి హత్యకు సంబంధించిన వివరాలను విలేకరులకు వివరించారు. 14వ తేదీన పొలానికి వెళ్లిన ఆంజనేయులు ఇంటికి రాకపోవడంతో మరుసటి రోజు అతని భార్య పద్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన మిడ్జిల్ ఎస్ఐ సైదులు విచారణ మొదలు పెట్టారు. అదేరోజు సాయంత్రం దుందుబీ వాగులో గుర్తుతెలియని మృతదేహం లభించిందని సమాచారం వచ్చింది. అక్కడికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదికలో జరిగింది హత్య అని తేలడంతో పోలీసులు తమదైన శైలిలో విచారణ వేగవంతం చేశారు. ఆంజనేయులుతో అతని సోదరుడు భూమి కోసం పలుమార్లు గొడవ పడగా ఈ కోణంలో దర్యాప్తు చేపట్టగా అసలు విషయం బయట పడింది.

హత్య జరిగిందిలా..

14 వ తేదీన బోనాల పండుగ ఉండడంతో రాత్రి వ్యవసాయ పొలం దగ్గర బోరు మోటారు పెట్టేందుకు వెళ్లిన ఆంజనేయులును తమ్ముడు శ్రీశైలం పథకం ప్రకారం స్క్రూడైవర్‌తో వచ్చి గొంతులో పొడిచాడు. తర్వాత గొడ్డలితో తలపైన నరికాడు. అన్న చనిపోయాడని నిర్ధారించిన తర్వాత మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించాలనుకున్నాడు. అతని వల్ల కాకపోవడంతో గ్రామంలోకి వెళ్లాడు. అతని మిత్రులు సాకలి పాండు, పాపకంటి విష్ణుల సహకారం కోరాడు. ముగ్గురు కలిసి మృతదేహాన్ని దుందుబీ వాగులోకి తెచ్చి చెట్ల పొదల్లో విసిరేశారు. ఈ సంఘటనను తమ్ముడు అంగీకరించడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్ఐ సైదులు, ఏఎస్ఐ జహంగీర్, సిబ్బంది రామస్వామి, బాలస్వామి, విష్ణు పాల్గొన్నారు.

కారు, బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

వెల్దండ(కల్వకుర్తి): మండలంలోని చెర్క్యార్ గేట్ వద్ద బుధవారం మధ్యాహ్నం కారు, బైక్ ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా.. చెర్క్యార్ గ్రామానికి చెందిన మీసాల చిన్న జంగయ్య, కటిక యాదయ్యలు బైక్‌పై వెల్దండ వైపు బయల్దేరారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వైపు వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సంపత్‌కుమార్‌కు డాక్టరేట్



పాలమూరు: వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమార్ గ్రామానికి చెందిన జి.సంపత్‌కుమార్‌రెడ్డి కర్నూల్ జిల్లా రాయలసీమ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ చక్రవర్తి పర్యవేక్షణలో ఆయన మందుల నాణ్యత, రక్తపోటు, కీళ్ల నొప్పులపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పూర్తిచేశారు. ప్రస్తుతం సంతప్ హైదరాబాద్‌లోని ఎంఎస్ఎన్ ల్యాబోరేటరీలో పరిశోధన విభాగం డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

గద్వాల క్రైం: రాయచూర్ నుంచి గద్వాలకు బస్సులో తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. కొత్తకోట గ్రామానికి చెందిన నాగిశెట్టి అనే వ్యాపారి రాయచూర్‌లో ఏడు బస్తాల గుట్కా ప్యాకెట్లను కొనుగోలు చేసి గద్వాల బస్సులో బయల్దేరాడు. విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ ఎస్ఐ అమ్జద్‌అలీ తన సిబ్బందితో ధరూరు మిట్ట వద్ద బస్సును ఆపి తనిఖీ చేసి గుట్కా ప్యాకెట్లు పట్టుకున్నారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకుని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.



తనిఖీలు చేస్తున్న పోలీసులు



- పర్యావరణ పరిరక్షణకు కృషి
- ఏటా 200 మట్టి విగ్రహాల పంపిణీ
- మూడేళ్లుగా వినూత్న కార్యక్రమం

ఆరేళ్లుగా మట్టి వినాయకుడే..

నాగర్‌కర్నూల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కన వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు గతంలో భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించే వారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో భారీ విగ్రహం సైతం మట్టితో తయారు చేయించి ప్రతిష్ఠిస్తున్నారు. ఆరేళ్లుగా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు(ఫైల్)



పర్యావరణాన్ని కాపాడాలనే..

ప్రతిఏటా వినాయక చవితి వేడుకలకు ఒకరిని చూసి మరొకరు రంగురంగుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. 9రోజుల పాటు పూజలు చేసి నిమజ్జనం చేయడం ద్వారా ఆ రంగులు నీటిలో కలిసి తర్వాత పర్యావరణం పూర్తిగా కలుషితం అవుతుంది. ముందు తరాల వారికి తీరని లోటు ఏర్పడుతుందని గ్రహించి ఇతర వస్తువులు కొనాలనే ఆశ ఉన్నా వాటిని పక్కన పెట్టి ప్రతిఏటా విగ్రహాల కొనుగోలు కోసం డబ్బు వాడుతున్నాం.

– లిఖిత, శ్రావ్య

ఆదర్శం.. అక్కాచెల్లెళ్లు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: వినాయక చవితి అంటేనే పెద్ద వేడుక. గల్లీ నుంచి ఢిల్లీదాకా పోటీ పడుతూ విగ్రహాలను నేనంటే నేనని ఎత్తయినా, కలర్‌ఫుల్ విగ్రహాలు నిలబెడుతూ సమాజంలో పేరొందాలని తాపత్రయ పడుతుంటారు. కానీ ఇందులో భక్తి పక్కన పెడితే తొమ్మిది రోజుల పాటు ఘనంగా వేడుకలు చేసి నిమజ్జనం చేసిన అనంతరం జరిగే పరిణామాలే పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేస్తాయి. వైభవంగా ఉత్సవాలు నిర్వహించి ఊరేగింపు చేసి అదరహో అనిపించినా.. చివరికి పర్యావరణానికి చేసిన కీడు ఏపాటి మోక్షం లభిస్తుందో అర్థం కాని పరిస్థితి. మారుతున్న కాలాన్ని బట్టి రంగుల విగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వడం మంచిది కాదని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా రంగుల విగ్రహాలను మరిచి మట్టి వినాయకులను వాడటం మొదలు పెట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన తీగల రమేష్, సువర్ణ కూతుళ్లు లిఖిత(9వ తరగతి), శ్రావ్య(7వ తరగతి) పట్టణంలో ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ప్రతిఏటా తమ బంధువులు ఇచ్చిన చిల్లరను దాచుకుని ఏటా 200 మట్టి వినాయకులను పట్టణంలో ఉచితంగా పంపిణీ చేయడం ప్రారంభించారు. ఈ ప్రక్రియ మూడేళ్లుగా విజయవంతంగా నడుస్తుండటంతో వీరిని పలువురు అభినందిస్తున్నారు, ఆదర్శంగా తీసుకుంటున్నారు. తల్లిదండ్రులిచ్చే డబ్బులను ఎప్పటికప్పుడు ఖర్చుచేసే ఈ రోజుల్లో బంధువులిచ్చే డబ్బులు దాచి పర్యావరణ హితం కోసం ఆలోచించి మట్టి వినాయకులను పంపిణీ చేయడం ఆదర్శనీయం.



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న అక్కాచెల్లెళ్లు

కోనసీమ కాదు..

కోయిల్‌సాగర్ ఆయకట్టు!

కోయిలకొండ కోట పైభాగం నుంచి చూస్తే కోయిల్‌సాగర్ బ్యాక్‌వాటర్, పంటలు పచ్చదనంతో చూడడానికి రెండు కళ్లు చాలని విధంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ అందమైన ఈ దృశ్యాన్ని చూస్తే ఇది మన ప్రాంతమేనా అన్నట్లు కనిపిస్తుంది. కోయిల్‌సాగర్ ఆయకట్టు ప్రాంతం బోల్లోనితండా దేవరకద్ర మండలంలో ఈ దృశ్యాన్ని సాక్షి కెమెరాలో బంధించింది..

– సాక్షి ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్

కోయిల్‌సాగర్ ఆయకట్టు ప్రాంతం



చిరస్థాయిగా గుర్తుంటాయి



మనిషి బతికినంత కాలంలో చేసేపనులే చిరస్థాయిగా గుర్తుంటాయి. మనం పోయేటప్పుడు వెంట తీసుకెళ్లేది మంచి, చెడు మాత్రమే. పదవులు ఉంటేనే ప్రజాసేవ చేసేకంటే నిస్వార్థంగా సేవచేస్తే ప్రజల గుండెల్లో నిలుస్తుంది. ఆపదలో ఉన్న వారికి తోచిన సాయం చేస్తున్నా. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందంటే బోర్లు వేయిస్తున్నా. మా తాత పేరున ఉన్న రంగారెడ్డిగూడను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

– జనంపల్లి అనిరుధ్‌రెడ్డి. యువపారిశ్రామికవేత్త. రంగారెడ్డిగూడ

- తాత అడుగుజాడల్లో మనువడు
- ప్రజల కష్టాలు తీరుస్తున్న జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి



రంగారెడ్డిగూడలో లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి అనిరుధ్‌రెడ్డి చేయించిన రథం

ఆపద్బాంధవుడు!

రాజాపూర్(జడ్చర్ల): ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ వారిపాలిట ఆపద్బాంధవుడిగా నిలిచి తాత ఆడుగుజాడల్లో నడుస్తు ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నాడు ఓ యువకుడు. రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ పారిశ్రామిక వేత్త జనంపల్లి అనిరుధ్‌రెడ్డి. జన్మనిచ్చిన గడ్డకు ఏదైనా చేయాలన్నా ఆలోచనతో ప్రమాదంలో గాయపడి ఆపదలో ఉన్న వారికి, అనారోగ్యం బారినపడిన వారికి వైద్యఖర్చులకోసం తనవంతు సాయం అందిస్తు వారిప్రాణాలు నిలుపుతున్నారు. ఎంత సంపాదించాం.. ఎన్ని ఆస్తులు కూడబెట్టుకున్నాం అనుకునే నేటి సమాజంలో ఆడపిల్లల పెళ్లిళ్లకు అన్నలా తనవంతు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలోని పురాతన లక్ష్మీనారాయణ ఆలయానికి పూర్వవైభవం తీసుకువస్తున్నారు. తమ ముత్తాత రంగారెడ్డి, తాత జగన్నాథ్‌రెడ్డి కాలం లో బ్రహ్మోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిం చేవారని గ్రామపెద్దలు చెప్పడంతో ఈ ఏడాది వారం రోజుల పాటు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఇటీవల రాజాపూర్, బా లానగర్ మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని తెలిస్తే వెంటనే బోరుబండి పంపించి డ్రిల్ చేయించి మోటారు కూడా సమకూర్చి తాగునీరు సమస్య తీర్చిన దాత అవుతున్నారు.

నా కొడుకు దక్కేవాడు కాదు

బ్రేన్‌ట్యూమర్ వచ్చి నా కొడుకు ఆస్పత్రిలో పడితే లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ఆపద్బాంధవుడిలా అనిరుధ్‌బాబు రూ.3లక్షలకు పైగా ఆస్పత్రి ఖర్చులు ఇచ్చి వైద్యం చేయించి పునర్జన్మనిచ్చాడు. ఇటీవల మా తండాలో నితిన్ అనే బాబుకు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురైతే లక్ష రూపాయలు ఆర్థికసాయం చేశారు.

– నర్సింహనాయక్, పెద్దగడ్డతండా




కిట్టు.. హిట్టు..!

వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.



ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.


ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీటీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.

- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన



జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు


	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

నమోదైన వ్యాపారులు : 1,95,411
ఇంకా మారాల్సింది: 5, 639
అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

‘నార్లాపూర్’
నీళ్లు తరలిస్తే ఉద్యమిస్తాం

- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

కొల్లాపూర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి డిండికి సాగునీటిని తరలిస్తే పాలమూరు అధ్యయన వేదికతోపాటు ఉమ్మడి జిల్లాల ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తామని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. పట్టణంలోని కేఎల్ఐ అతిథిగృహంలో బుధవారం వివిధ అఖిలపక్ష పార్టీల నాయకులతో పాలమూరు ప్రాజెక్టులపై బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లాకు గోదావరి నుంచి 70శాతం సాగునీరు అందుతుందని, మళ్లీ పాలమూరు – రంగారెడ్డి నుంచి నల్లగొండకు నీళ్లు తీసుకెళ్లడం ప్రభుత్వానికి తగదన్నారు. నాగార్జునసాగర్ నుంచి నల్లగొండకు నీరు తీసుకెళ్లేందుకు అవకాశమున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా మంత్రి జూపల్లి పాలమూరు నుంచి డిండికి నీళ్లు తీసుకెళ్లడం తప్పుకాదని మాట్లాడటం విడ్డూరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణానదిలో పాలమూరు వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. గోదావరి నది నుంచి నీళ్లు తీసుకుపోవటానికి వారికి చాలా వనరులు ఉన్నాయని, పాలమూరు ప్రాజెక్టు నుంచి నీటిని తరలించడం భావ్యం కాదన్నారు. పాలమూరు భవిష్యత్‌ను కాపాడేందుకు జిల్లాలోని ప్రతిపక్ష పార్టీలను కలుపుకుని మొదటి విడత పోరాటానికి సిద్ధమవుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 28న కొల్లాపూర్‌లో అఖిలపక్ష పార్టీలతో కలిసి మహాధర్నా చేపడుతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చంద్రశేఖర్‌శెట్టి, పస్పుల నర్సింహ, శివానందం, బండి వెంకట్‌రెడ్డి, మేకల నాగరాజు, గండి భాస్కర్, ఈశ్వర్, అశోక్ పాల్గొన్నారు.



మహాధర్నా కరపత్రాలు విడుదల చేస్తున్న రాఘవాచారి, నాయకులు

ఆదుకోకపోతే మలిదశ ఉద్యమం



గూడెం గ్రామంలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల ర్యాలీ

చిన్నంబావి(వనపర్తి): శ్రీశైలం నిర్వాసితులను ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోకపోతే మలిదశ ఉద్యమం తప్పదని నిర్వాసితుల సంఘం, తెలంగాణ నవనిర్మాణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌గుప్తా అన్నారు. మంగళవారం మండలంలోని గూడెం గ్రామంలో నిర్వాసిత కుటుంబాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లలో 67గ్రామాలు పూర్తిగా నీట మునిగిపోవటంతో 11వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. రైతులు కూలీలుగా మారి వలస వెళ్లారని అన్నారు. 98జీఓను సవరించి, తమకు వారసత్వ ఉద్యోగాలను ఇవ్వాలని, అర్హత లేని వారికి ప్రతి కుటుంబానికి పది లక్షల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా రామచంద్ర సాగర్, ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, బిచ్చన్న ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర, రవీందర్ రెడ్డి పదిమందితో కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ వేణుగోపాల్, ప్రజాసంఘాల నాయకులు రాజరాంప్రకాష్, ప్రవీణ్‌కుమార్, మునికుమార్, కేసీరెడ్డిదామోదర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామచంద్రయ్య, హరికుమార్ రెడ్డి ఖాజ, చిన్నఖాజ, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు ‘ఆధార్ ’

నారాయణపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలకు ఆధార్‌కార్డు తప్పనిసరి అయింది. ఇదివరకు 5ఏళ్లలోపు చిన్నారులకు ఆధార్‌కార్డు ఉండేది కాదు. కానీ పుట్టిన ప్రతిబిడ్డకు ఆధార్‌కార్డు తప్పనిసరి అని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్థానిక సబ్ కలెక్టర్ కృష్ణాదిత్యా నారాయణపేట పట్టణంలో 5ఏళ్లలోపు చిన్నారులకు ఆధార్‌కార్డు చిత్రీకరణ కోసం అంగన్‌వాడీ సెంటర్లలో కేంద్రాలు ఏర్పాటు చేయించారు. వారం రోజులుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు 23కేంద్రాల్లో 800మంది చిన్నారులకు ఫొటోలు తీసుకున్నారు. వెంటనే వారి సెల్ నంబర్లకు ఎన్‌రోల్‌మెంట్ నంబర్ పంపుతున్నారు. వారం రోజుల్లో ఆధార్ కార్డును ఆన్‌లైన్‌లో మీసేవా కేంద్రాల నుంచి పొందవచ్చు. నెల రోజుల తర్వాత ఇంటికే పోస్టల్ ద్వారా ఆధార్‌కార్డు ఇంటికి చేరుతుంది. 6–7వయస్సు పిల్లలకు నేరుగా మీసేవా ఆధార్ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు.

సీపీఎస్ రద్దుకు ఐక్యంగా పోరాడదాం



మాట్లాడుతున్న రామకృష్ణగౌడ్

- ఉద్యోగ సంఘాల మాస్ క్యాజువల్ లీవ్‌కు మద్దతు
- టీజీఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణగౌడ్

మహబూబ్‌నగర్ న్యూటౌన్ : సీపీఎస్ విధానం రద్దుకు ఉద్యోగులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కమిటీ అత్యవసర సమావేశాన్ని బుధవారం జిల్లా క్లబ్‌లో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు కోసం పోరాటాలు చేస్తున్న ఉద్యోగ సంఘాలకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు సెప్టెంబర్ 1న మాస్ క్యాజువల్ లీవ్ నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో టీజీఓ కేంద్ర కమిటీ సూచన మేరకు అత్యవసరంగా సమావేశమై పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. 2018 లోపు పీఆర్సీ కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలన్నారు. టీజీఓ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బక్క శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాది కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఆర్డర్ టు సర్వ్‌పై ఇతర జిల్లాలకు పంపిన ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సస్పెన్షన్‌కు గురైన అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీజీఓ జిల్లా జాయింట్ సెక్రెటరీ రవికుమార్, నాయకులు చంద్రశేఖర్, సురేష్, ఫర్కుందా తస్నీమ్, తిరుపతి రెడ్డి, మల్లిఖార్జున్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నాలుగు లైన్ల రోడ్డు పనులు ప్రారంభించాలి

ఆర్‌అండ్‌బీ సీఈ గణపతికి ఎమ్మెల్యే వినతి



ఆర్‌అండ్‌బీ సీఈకి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణం గుండా వెళ్తున్న జాతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ఆర్‌అండ్‌బీ సీఈ కార్యాలయంలో ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోపాటు ఆర్‌అండ్‌బీ సీఈ గణపతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జడ్చర్ల నుంచి మక్తల్ వరకు జాతీయ రహదారి మంజూరు అయ్యిందని, ఈ రోడ్డు మహబూబ్‌నగర్ గుండా వెళ్తుందని అన్నారు. జిల్లా కేంద్రంలోని రోడ్డు పనులకు రూ.30కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. వెంటనే ఈ పనులు ప్రారంభించాలని కోరారు. మినిస్ట్రి రోడ్స్ నేషనల్ హైవేస్ రీజినల్ అధికారి కృష్ణప్రసాద్, ఎస్ఈ వసంతలకు సమస్యలను వివరించారు.

వలస వెళ్తున్న చెంచులు వెనక్కి..

సకాలంలో స్పందించిన అధికారులు

లింగాల: మండలంలో మళ్లీ గుంపుమేస్త్రీల ఆగడాలు మొదలయ్యాయి. కూలీలను వలస తీసుకెళ్లేందుకు రంగంసిద్ధం చేసుకుంటున్నారని తెలుస్తోంది. అధికారులు సకాలంలో స్పందించడంతో వలస వెళ్తున్న చెంచులు మార్గమధ్య నుంచి వెనక్కి వచ్చారు. ఈ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆ వివరాలు మండల పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన గుంపుమేస్త్రి గోబ్రియ్య, అప్పాయిపల్లికి చెందిన మరో వ్యక్తి శ్రీరాములు, బల్మూర్ మండలం అంబగిరికి చెందిన 11మంది చెంచులను కర్ణాటక ప్రాంతానికి మంగళవారం ఓ ప్రైవేటు వాహనంలో తరలించారు. ఈ విషయం ఐటీడీఏ, అచ్చంపేట ఆర్డీఓకు తెలియడంతో వారు స్థానిక తహసీల్దార్ శరబందును అప్రమత్తం చేశారు. ఆయన ఆరా తీయడంతో గుంపుమేస్త్రీ వెంటనే అప్రమత్తమై చెంచులను వెనక్కి తీసుకొచ్చాడు. బుధవారం అంబగిరికి వెళ్లిన తహసీల్దార్ శరబందు, వీఆర్వో తిర్పతయ్య చెంచులను కలిశారు. రాయచూర్‌కు 20కిలోమీటర్ల దూ రం నుంచి తిరిగి వచ్చామని అధికారులకు తెలి పారు. తమకు స్థానికంగా ఉపాధి లేక వలసలు వెళ్లాల్సి వస్తుందని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు.



చెంచులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శరబందు

జూరాల వద్ద వారాబందీ ప్రారంభం

- పీజేపీకి స్వల్పంగా కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

ధరూరు: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లోలు పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో ఎగువ ప్రాంతంలోని నారాయణపూర్ ప్రాజెక్టులో ప్రారంభమైన వారాబందీ పద్ధతిని జూరాల ప్రాజెక్టు వద్ద కూడా పాటిస్తున్నట్లు పీజేపీ ఈఈ చక్రధర్ తెలిపారు. కుడి ప్రధాన కాలువను మూడు భాగాలుగా విభజించి ప్రతి భాగంలోని డిస్టిబ్యూటరీలు 3రోజుల పాటు మూసివేసి నాలుగు రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. వారాబందీ పద్ధతిని ఈనెల 28వ తేదీ నుంచి అమలుచేస్తున్నట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ డి–1 నుంచి డి–6 వరకు, 1–ఎల్ నుంచి 16–ఎల్ డిస్ట్రిబ్యూటరీలను సోమవారం నుంచి బుధవారం వరకు మూసివేయనున్నట్లు తెలిపారు. డి–31 నుంచి డి–35 వరకు బుధవారం నుంచి శుక్రవారం వరకు, డి–36 నుంచి డి–38 వరకు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూసివుంచి ఆ తర్వాత నాలుగు రోజులపాటు రైతులకు సాగునీటిని అందించనున్నట్లు తెలిపారు.



జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం

కొనసాగుతున్న ఇన్‌ఫ్లో...

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో కొనసాగుతున్నదని పీజేపీ అధికారులు తెలిపారు. 2040క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా కుడికాలువ ద్వారా 824క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 1250క్యూసెక్కులు, సమాంతర కాలువ ద్వారా 45క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2214క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు నీటిమట్టం మొత్తం 9.66టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.17టీఎంసీల నీరునిల్వ ఉంది.

అవాంతరాలను అధిగమించి..

ఆ గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ఎన్నో అడ్డంకులు, అవాంతరాలు. అయినా పట్టు వదలకుండా గ్రామ సర్పంచ్ సర్వీస్ సెంటర్ కోసం ప్రయత్నించాడు. చివరికి గ్రామానికి సర్వీస్ సెంటర్ మంజూరైంది. కేవలం మూడు నెలల్లోనే రూ.3.50కోట్ల చెల్లింపులు ఈ కేంద్రం ద్వారా నిర్వహించారు. దీంతో జిల్లా అధికారుల సైతం నివ్వెరపోయారు. ఒక చిన్న గ్రామంలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా కోట్లాది రూపాయల టర్నోవర్ జరగడం వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. జిల్లా అధికారుల చొరవతో జాతీయ స్థాయి అవార్డు ఆ గ్రామాన్ని వరించింది. అదే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సింగోటం గ్రామం.



సింగోటం గ్రామ పంచాయతీ కార్యాలయం

- సింగోటం కామన్‌సర్వీస్ సెంటర్ ఘనత
- జిల్లాకు పేరుతెచ్చిన సెంటర్ పనితీరు
- తక్కువ వేతనంతోనే మెరుగైన సేవలు
- అవార్డు రావడంపై గ్రామస్తుల హర్షం


కేంద్రంలో లావాదేవీలు జరుపుతున్న నిర్వాహకురాలు పద్మ

కొల్లాపూర్: పింఛన్లు, బ్యాంకుల లావాదేవీలను గ్రామంలోనే నిర్వహించుకునేందుకు వీలుగా కామన్ సర్వీస్ సెంటర్లను కేంద్ర ప్రభుత్వం జిల్లాలోని పలుప్రాంతాల్లో ఏర్పాటు చేసింది. దీనిగురించి తెలియడంతో సింగోటంలో కూడా కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించాలని గ్రామ సర్పంచ్ వెంకటస్వామి భావించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తే గ్రామస్తులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అనుకున్నాడు. ఇదే విషయాన్నిఅధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో గ్రామంలో కొన్ని రాజకీయపరమైన అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితి అధిగమించేందుకు పంచాయతీ సభ్యులతో కలిసి కలెక్టర్‌ను, ఇతర అధికారులను కలిశారు. వారి నుంచి సానుకూల స్పందన వచ్చింది. అలా గతఏడాది ఫిబ్రవరి 4న గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. మొదట్లో పింఛన్లు మాత్రమే పంపిణీ చేసేవారు. తర్వాత బ్యాంకుల లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఆయాబ్యాంకుల అధికారులను సర్పంచ్ కలిసి మాట్లాడారు. వారు సరేననడంతో గ్రామస్తులు ఈ కేంద్రంలోనే లావాదేవీలు నిర్వహించుకుంటున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలని..



మా గ్రామస్తులు పింఛన్ల కోసం, ఉపాధి డబ్బుల కోసం, బ్యాంకు వ్యవహారాల కోసం నిత్యం కొల్లాపూర్ వెళ్లాల్సి వచ్చేది. ఓ రోజంతా అదేపని. దీన్ని గుర్తించి గ్రామంలో కామన్‌సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు కృషిచేశా. కేంద్రం నిర్వహణ ఆశించిన దానికంటే మెరుగ్గా ఉంది. అందుకు జాతీయ అవార్డు రావడమే నిదర్శనం.

– వెంకటస్వామి, సర్పంచ్, సింగోటం

అవార్డు రావడం ఆనందంగా ఉంది.



గ్రామ సర్పంచ్ చొరవతో సర్వీస్ సెంటర్ ఏర్పాటయ్యింది. కేంద్రం నిర్వహణ ద్వారా వచ్చే వేతనం చాలా తక్కువగా ఉంటుంది. అయినా సరే పంచాయతీ ఇస్తున్న ప్రోత్సాహంతో కేంద్రాన్ని నిర్వహిస్తూ వచ్చా. ఎస్‌బీహెచ్ బ్యాంకు మేనేజర్, సిబ్బంది కూడా పూర్తి సహకారం అందించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నగదు చెల్లింపులు చేశా. కష్టపడి పనిచేసినందుకు ప్రభుత్వం అవార్డుతో సత్కరించింది. జాతీయ అవార్డు రావడంతో గ్రామస్తులు అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– పద్మ, కేంద్ర నిర్వాహకురాలు

రెండు గ్రామాల పింఛన్ డబ్బుల చెల్లింపులు

సర్వీస్ సెంటర్‌లో సింగోటంతో పాటు, మైలారం గ్రామస్తులకు పింఛన్ డబ్బుల చెల్లిస్తున్నారు. సింగోటం, జవాయిపల్లి గ్రామాల్లోని 6వందల మంది, మైలారం పంచాయతీ పరిధిలోని 4వందల మంది నెలనెలా ఇక్కడే పింఛన్లు పొందుతున్నారు. వీరితో పాటు ఈజీఎస్ కూలీల డబ్బుల చెల్లింపులు, సబ్సిడీ సొమ్ము, పంట నష్టపరిహారం, ఉద్యోగుల వేతనాలు, కాంట్రాక్టర్లకు నగదు చెల్లింపులు కూడా జరుగుతున్నాయి. ఒక్కో వ్యక్తి రూ.లక్ష వరకు నగదు డ్రా చేసుకునే వెసులుబాటు ఉంది. ఇలా నెలకు రూ.కోటికి పైగా చెల్లింపులు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ దాదాపు రూ.4.50కోట్ల వరకూ చెల్లింపులు జరిగాయి.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ వివరాలను పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి బుధవారం వెల్లడించారు. ఈ మేరకు కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మక్తల్‌కు చెందిన కర్నె స్వామి, ఉపాధ్యక్షులుగా ఊట్కూర్‌కు చెందిన ఆశప్ప, నారాయణపేటకు చెందిన ఎస్.బాల్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుండి నారాయణరెడ్డి, భూత్పూర్ నుండి వేణుగోపాల్‌రెడ్డి, జడ్చర్ల నుండి వెంకటయ్య, ప్రధానకార్యదర్శులుగా హన్వాడకు చెందిన మంతటి రాములు, దేవరకద్రకు చెందిన కుర్వ రమేశ్, నారాయణపేటకు చెందిన బి.శివరావిరెడ్డిని నియమించినట్లు తెలిపారు. అలాగే, కార్యదర్శులుగా మాగనూర్ కృష్ణయ్య, దేవరకద్ర శేఖర్, నారాయణపేట శ్రీనివాస్‌రెడ్డి, మక్తల్ నర్సింహులు, మద్దూర్ లాలప్ప, కోశాధికారిగా మక్తల్‌కు చెందిన సత్యనారాయణరెడ్డిని నియమించినట్లు వివరించారు.

సాగునీరు వెంటనే విడుదల చేయాలి

ధరూరు: నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగమైన గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ల నుంచి రైతుల పంటలను కాపాడేందుకు సాగునీటిని విడుదల చేయాలని గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. బుధవారం సాయంత్రం ఆమె మండల పరిధిలోని ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ర్యాలంపాడు రిజర్వాయర్‌లో ఒక టీఎంసీ నీరు నిల్వఉందన్నారు. గుడ్డెందొడ్డి రిజర్వాయర్ లోనూ నీళ్లున్నాయన్నారు. రైతులు ఖరీఫ్ పంట సాగు చేసుకున్నారని, వేసుకున్న పంటలను కాపాడేందుకు వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. గత నాలుగైదేళ్లుగా రైతులకు రిజర్వాయర్ల ద్వారా సాగునీటిని విడుదల చేస్తున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈసారి కూడా పెద్దఎత్తున పంటలు సాగు చేశారన్నారు. ప్రస్తుతం నీటిని విడుదల చేయకుండా అధికారులు తాత్సారం చేయడం మంచిది కాదన్నారు. నీటి విడుదల విషయమై పీజేపీ ఎస్ఈతో మాట్లాడామని, నీటిని వృథా చేయకుండా, పంటలు ఎండిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బండల వెంకట్రాములు, నాగేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, గోపాల్, తాటికుంట చంద్రశేఖర్‌రెడ్డి, సంజీవ్ భరద్వాజ, విక్రంసింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మన్న, హనిమిరెడ్డి తదితరులున్నారు.


ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీకే అరుణ

మక్తల్‌పై ప్రత్యేక శ్రద్ధచూపుతా..

ఎమ్మెల్యే చిట్టెంకు సీఎం కేసీఆర్ హామీ

మక్తల్ : మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని సీఎం కేసీఆర్ మక్తల్ ఎమెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యే తన నియోజవర్గలో పలు అభివృద్ధి పనులపై సీఎంను కలిశారు. వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో జరిగిన అధికారుల సమావేశంలో ఎమ్మెల్యేతో ప్రత్యేకంగా మాట్లాడారు. మక్తల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆత్మకూర్‌లో రోడ్ల విస్తరణ గురించి వాకబు చేశారు. భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్ల నుంచి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారా అని అడిగారని ఎమ్మెల్యే తెలిపారు.


సీఎంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం

కాటన్‌మిల్ కార్మికులకు అండగా ఉంటాం

మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


మంత్రి జూపల్లిని సన్మానిస్తున్న కాటన్‌మిల్ కార్మికులు

కల్వకుర్తి : కల్వకుర్తి మండల పరిధిలోని సూర్యలత కాటన్ మిల్లు కార్మికులకు అండగా ఉంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు అధికారులు, మిల్లు యాజమాన్యం కార్మికుల సమక్షంలో జరిపిన చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా కార్మికులు బుధవారం హైదరాబాద్‌లో జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి సన్మానించారు. మిఠాయిలు తినిపించారు. నాయకులు సూర్యప్రకాష్‌రావు, కార్మికులు, కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

దాడులను సహించం

- దళితులపై దాడులు చేయాలనుకుంటే తరిమికొడతాం
- ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంద కృష్ణ మాదిగ

నాగర్‌కర్నూల్ క్రైం: దళితులపై దాడులు చేయాలనుకుంటే సహించేది లేదని, ఎంతటివారినైనా తరిమి కొడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. బుధవారం స్థానిక సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని, అణివేసే ధోరణితో పాలకపక్షం వ్యవహరిస్తోందని ఆరోపించారు. సిరిసిల్లలోని నేరళ్లలో పోలీసులు దళితులపై విచక్షణా రహితంగా దాడులు జరిపారని, అదే ధోరణిలో నాగర్‌కర్నూల్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ దళితులను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వెనక్కి తగ్గకపోతే దళితులు ఏకమై తరిమికొడతారని, అక్కడి ఎస్పీకి పట్టిన గతే నాగర్‌కర్నూల్ ఎస్పీకి పడుతుందని హెచ్చరించారు. అన్నివర్గాల ప్రజల పోరాట ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించిందని, అందులో దళితుల ప్రమేయమే ఎక్కువగా ఉన్న సంగతిని పాలకపక్షం గుర్తించాలని అన్నారు. పోలీసులతో టార్గెట్ చేయిస్తూ, విచక్షణా రహితంగా వ్యవహరించడం తగదన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 20మండలాలు ఉంటే కేవలం బిజినేపల్లి మండలంలో 7మందిపై రౌడీషీట్ కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వారిపేరున పోస్టర్లు రిలీజ్ చేయడం చూస్తే దళితుల పట్ల ద్వేషభావం స్పష్టమవుతుందన్నారు. రెడ్లు, దొరలు ఎక్కడా రౌడీషీట్లకు అర్హులు కారా అంటూ ప్రశ్నించారు.


మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

వర్గీకరణకు కేంద్రం అనుకూలం

ఎస్సీ వర్గీకరణకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుకూలంగానే ఉందని మందకృష్ణ అన్నారు. ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు, వర్గీకరణ కాకుండా కొన్ని అపోహాలు బహిర్గతం చేస్తూ అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేతలు మంగి విజయ్, గూట విజయ్, కోళ్ల శివ, ఎంఈఎఫ్ నేతలు వంకేశ్వరం నిరంజన్, దేవరపాగ ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర నాయకులు జెట్టి ధర్మరాజు, ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో
రవి: జయ జానకి నాయక
రామకృష్ణ: నేనే రాజు నేనే మంత్రి
రమణ: లై



వినాయక చవితి పుస్తకావిష్కరణ

నాగర్‌కర్నూల్‌రూరల్‌: స్థానిక సంతబజార్‌లో సెలక్షన్‌ సిండికేట్‌ సొసైటీ ఆధ్వర్యంలో ఎలిమె సత్యం చేతుల మీదుగా 2017 వినాయక చవితి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రంజిత్‌కుమార్, జయశేఖర్, రమేష్, నర్సింహస్వామి, మోహన్‌ తదితరులున్నారు.

ఉపాధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏపీడీ శ్రీనివాసులు కోరారు. బుధవారం మండల పరిషత్‌ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. హరితహార కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇటీవల రోడ్లకిరువైపులా నాటిన మొక్కలను రక్షించేందుకు ట్యాంకుల ద్వారా నీటిని ఏర్పాటు చేసి రోజూ మొక్కలకు నీరు పోయించే బాధ్యత ఫీల్డ్‌ అసిస్టెంట్లు మర్చిపోరాదన్నారు. ట్యాంకర్లకు సంబంధించిన వివరాలను గ్రామసభలో తెలియజేసి ఏర్పాటు చేసిన యజమానులకు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల మేరకు బిల్లులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ ద్వారా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరగా చెల్లించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఎంపీడీఓ కె.చంద్రశేఖర్‌ రెడ్డి, ఏపీఓ చంద్రసిద్ధార్థ, ఈసీ రవిరాజు, టీఏలు, ఎఫ్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో సమీక్షిస్తున్న ఏపీడీ శ్రీనివాస్‌

కార్పొరేషన్‌ రుణాలకు ఇంటర్వ్యూలు



తాడూరు: లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

తాడూరు: ఎస్సీ కార్పొరేషన్‌ ద్వారా మంజూరైన యూనిట్లకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్‌బీహెచ్‌ నాగర్‌కర్నూల్‌ శాఖ ఆధ్వర్యంలో 11 యూనిట్లు మంజూరు కాగా 66మంది దరఖాస్తులు చేసుకున్నారని ఈఓపీఆర్డీ జి.సురేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్వ్యూలకు 61మంది హాజరయ్యారు. ఎస్‌బీహెచ్‌ మేనేజర్‌ రవిశంకర్, ఫీల్డ్‌ఆఫీసర్‌ పాండు రంగడు, ఎంపీడీఓ కె.చంద్రశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: నాగర్‌కర్నూల్‌ ఎస్‌బీహెచ్‌ పరిధిలోని గడ్డంపల్లి, గౌతంపల్లి, గట్టురాయిపాకుల, అనంతసాగర్‌ చెందిన ఎస్సీ కార్పొరేషన్‌ లబ్ధిదారులకు నాగర్‌కర్నూల్‌ బ్రాంచ్‌ మేనేజర్‌ రవిశంకర్, తెలకపల్లి ఎంపీడీఓ కాళిందిని, ఈఓపీఆర్డీ ప్రకాష్‌కుమార్, ఫీల్డ్‌ ఆఫీసర్‌ పాండు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 74మంది దరఖాస్తు చేసుకోగా 50మంది హాజరయ్యారు. రఘుపతిపేట మండలం కల్వకుర్తి ఆంధ్రాబ్యాంకు పరిధిలోని నడిగడ్డకు చెందిన 21మంది దరఖాస్తు చేసుకోగా 16మంది హాజరయ్యారు. గురువారం తెలకపల్లి, కారువంగ గ్రామీణ వికాస్‌ బ్యాంకులలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.

దేవ్‌సింగ్‌ మృతి తీరనిలోటు

నాగర్‌కర్నూల్‌ క్రైం: దేవ్‌సింగ్‌ మృతి సీపీఎస్‌ ఉద్యమానికి తీరని లోటని టీసీపీఎస్‌ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో దేవ్‌సింగ్‌ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాసులు, కార్తీక్, సుధాకర్, మోహన్‌సాగర్, కోటేష్, బలరాజు, ప్రదీప్, భాస్కర్, నర్సింహ, జైపాల్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, వెంకటేష్‌ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌ ఎడ్యుకేషన్‌: సీపీఎస్‌ రద్దుకు ఎందరినో చైతన్యపర్చిన సీపీఎస్‌ ఉపాధ్యాయుడు దేవ్‌సింగ్‌ మృతిచెందడం తీరని లోటని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణ అన్నారు. ఎంఏ.సాధిక్‌ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ యాజమాన్యం స్పందన

కందనూలు: తమ గ్రామానికి ఉదయం వేల బస్సులు రాక ఇబ్బందులు పడుతున్నామని కొందరు ప్రయాణికులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్‌ శ్రీధర్‌ స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్‌ రాజీవ్‌ప్రేమ్‌కుమార్‌కు ఆ రూట్లో ఉదయం బస్సు నడపాలని ఫోన్లో చెప్పారు. దీంతో ఆర్టీసీ అధికారులు నేటి నుంచి ఉదయం 7గంటలకు నాగర్‌కర్నూల్‌ ఆర్టీసీ బస్టాండ్‌ నుంచి కోడేర్‌ మండల కేంద్రానికి బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్‌ బుధవారం తెలిపారు.

బహుజన పుస్తకావిష్కరణ కరపత్రం విడుదల

తాడూరు: మండల కేంద్రంలో బుధవారం బహుజన పుస్తకావిష్కరణ కరపత్రం విడుదల చేశారు. బహుజన సంఘాల జాయింట్‌ యాక్షన్‌ కమిటీ జిల్లా నేత కొత్తపల్లి శివప్రసాద్‌ ఆధ్వర్యంలో విడుదల చేశారు. భాస్కర్, ఎల్లస్వామి, నాగరాజు, శ్రీను, శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్‌ కార్మికులను రెగ్యులరైజ్‌ చేయాలి

నాగర్‌కర్నూల్‌ ఎడ్యుకేషన్‌: విద్యుత్‌ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్‌ కార్మికులందరినీ రెగ్యులరైజేషన్‌ చేయాలని 327 యూనియన్‌ జిల్లా అధ్యక్షుడు కె.సతీష్‌కుమార్‌ అన్నారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో వచ్చేనెల 8న జరగబోయే ఎన్నికల వాల్‌పోస్టర్‌ ఆవిష్కరించి మాట్లాడారు. డివిజన్‌ అధ్యక్షుడు లక్ష్మయ్య, కార్యదర్శి లాలయ్య, సభ్యులు జె.శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

తిమ్మాజిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని డీఆర్‌డీఓ పీడీ సుధాకర్‌ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీఓ రామ్మూర్తి, ఏపీఓ జ్యోతి, ఏపీఎం శ్రీహరితో సమావేశమయ్యారు. మండలంలో జరుగుతున్న హరితహారం, ఉపాధి పనులపై సమీక్ష చేశారు. ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు, ఇంకా ఎన్ని మొక్కలు నాటాలో తెలుసుకున్నారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి పనుల్లో వేగం పెంచాలన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

నాగర్‌కర్నూల్‌రూరల్‌: వైశ్యుల అభివృద్ధి కోసం కృషిచేస్తానని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు ఎలిమె సత్యం అన్నారు. బుధవారం పట్టణంలోని కన్యకపరమేశ్వరి ఆలయంలో సత్యం అధ్యక్షతన నూతన కార్యవర్గ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణంలో కార్యాలయ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా, నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జయశేఖర్, శేఖర్, రమేష్, మోహన్, బంగారయ్య పాల్గొన్నారు.

'దళితులపై దాడులు ఆపకుంటే తిరుగుబాటు'

తిమ్మాజిపేట: జిల్లాలో దళితులపై దాడులు ఆపకుంటే తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం రాత్రి బిజినేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని దళితుల్లో ఎదుగుతున్న నాయకులను భయభ్రాంతులకు గురిచేసి వారిపై రౌడీషీట్‌ ఓపెన్‌ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. జిల్లాలో దళితులపై కేసులు నమోదు చేస్తున్న ఎస్పీ భూముల కబ్జాకు పాల్పడుతున్న అగ్రకులాల వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడంలేదని విమర్శించారు. దళితులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకునే వరకు ఇక్కడి దళితులు పోరాటం చేస్తారని, తాము అండగా ఉంటామన్నారు. మస్తాన్‌ మాదిగ, విజయ్, గూట విజయ్, రాంచందర్‌ తదితరులు ఉన్నారు.

చిరువ్యాపారులకు వరం రుణాలు

కందనూలు: చిరువ్యాపారం చేసుకునే వారికి సహకార బ్యాంకు (సింగిల్‌ విండో) వరంలా ఉపయోగపడుతుందని సింగిల్‌ విండో చైర్మన్‌ వెంకట్రాములు అన్నారు. బుధవారం పట్టణంలోని సింగిల్‌ విండో కార్యాలయంలో అర్హులైన 12మందికి రుణాలకు సంబంధించిన లోన్‌ లెటర్స్‌ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.1కోటితో చిరు వ్యాపారుల అభివృద్ధికి రుణాలు ఇస్తున్నామని.. వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన 12మందికి రూ.లక్ష చొప్పున రూ.12లక్షలు బ్యాంకు ఖాతాలలో జమ చేశామని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్‌ రియాజ్‌ అహ్మద్, సింగిల్‌ విండో డైరెక్టర్స్‌ కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, కాశన్న, వెంకటరెడ్డి, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.



లోన్‌ లెటర్‌ను ఇస్తున్న చైర్మన్‌ వెంకట్రాములు

Zone Guide

నేడు ఎంఆర్‌ టీకా పంపిణీ

నాగర్‌కర్నూల్‌: బిజినేపల్లి మండలం లట్టుపల్లి పీహెచ్‌సీ పరిధిలోని మంగనూరు, లట్టుపల్లి, రావులచెరువుతండాలో గురువారం మీజిల్స్‌ రుబెల్లా టీకా పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి శరత్‌చంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలలో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 15ఏళ్లలోపు పిల్లలకు టీకా వేయించాలని తెలిపారు.

ఏరియా ఆస్పత్రి రోగులకు అన్నదానం

నాగర్‌కర్నూల్‌: స్థానిక ఏరియా ఆస్పత్రిలో గురువారం సాయిప్రశాంతి చారిటబుల్‌ ట్రస్ట్, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కన్వీనర్లు విశ్వప్రసాద్, రామలక్ష్మయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

జాతీయ సమావేశాలకు తరలిరండి

నాగర్‌కర్నూల్‌రూరల్‌: హైదరాబాద్‌ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 27, 28 తేదీలలో నిర్వహించే దళిత్‌ శోషణ్‌ ముక్తి మంచ్‌ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాస్‌ లక్ష్మణ్‌ పిలుపునిచ్చారు. 27న రాజ్యాంగ సామాజిక న్యాయం, సవాళ్లు అనే అంశంపై ఖాకీ మాధవరావు అధ్యక్షతన సెమినార్‌ ఉంటుందన్నారు.

ఇంటర్వ్యూ

విద్యుత్‌ బిల్లులు చెల్లించాలి

– శ్రీనివాసులు, ఏఈ

తెలకపల్లి: విద్యుత్‌ వినియోగదారులు బిల్లులు సకాలంలో చెల్లించాలని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

ప్రశ్న: రైతులకు 9గంటలు విద్యుత్‌ అందుతుందా?

జ: ప్రస్తుతం 9 గంటల విద్యుత్‌ అందిస్తున్నాం. త్వరలోనే 24గంటల విద్యుత్‌ అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషిచేస్తున్నాం.

ప్రశ్న: గ్రామాల్లో పాత వైర్లను తొలగించారా?

జ: మండలంలోని పలు గ్రామాల్లో పాతవైర్లు ఉన్నాయని గుర్తించాం. ఇప్పటికే కొన్ని తొలగించాం. మిగతా వాటిని తొలగించి నూతన వైర్లు ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: ప్రమాదభరిత స్తంభాలు ఎన్ని ఉన్నాయి?

జ: వెయ్యికి పైగానే శిథిలావస్థలో ఉన్నాయి. మండల కేంద్రంలోనే 30 వరకు ఉన్నాయి. కొత్త వాటిని ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే 2వేల స్తంభాలు కొత్తగా ఏర్పాటు చేశాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని సబ్‌స్టేషన్లు పనిచేస్తున్నాయి?

జ: తెలకపల్లి, పెద్దూరు, తాళ్లపల్లితోపాటు ఇటీవల గోలగుండంలో మరో సబ్‌స్టేషన్‌ నిర్మితమైంది. వీటి కింద 15 ఫీడర్ల ద్వారా విద్యుత్‌ సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న: ప్రజలకు రాయితీలు ఉన్నాయా?

జ: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు దీన్‌దయాల్‌ పథకంలో భాగంగా తెల్ల రేషన్‌ కార్డు ఉన్న ప్రతిఒక్క వినియోగదారుడికి ఈ పథకం వర్తిస్తుంది.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

	Person	Instrument	Profession
1)	R	Guitar	Professor
2)	S	Sitar	Doctor
3)	T	Trumpet	Author
4)	U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?


పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి




దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నోటీసులు జారీ

- 'సాక్షి' కథనానికి స్పందించిన నగరపంచాయతీ అధికారులు
- నిబంధనలు ఉల్లంఘించిన 12 భవన నిర్మాణ యజమానులకు నోటీసులు
- నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే: టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్


మంగళవారం 22-8-2017

నోటీసులిస్తున్నాం

నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ పరిధిలో అక్రమంగా కొందరు బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నది మా దృష్టికి వచ్చింది. వారికి నోటీసులిస్తున్నాం. గతంలో ఇలాగే నగర పంచాయతీ అనుమతి లేకుండా జరిగిన నిర్మాణాలపై ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేశాం. కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలపై విచారణ జరుపుతాం. అలాంటివి రుజువైతే తాత్కాలిక ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తాం. మాపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవు.
– జయంత్‌కుమార్‌రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్

అవినీతిలోనూ నం.1

ఉత్తమ నగర పంచాయతీలో ఒక్కొక్కటిగా బయటపడుతున్న అక్రమాలు

- జిల్లాకేంద్రంలో భవన నిర్మాణాల అనుమతుల్లో అవినీతి
- భారీగా చేతులు మారిన డబ్బులు
- కాంట్రాక్టు ఉద్యోగుల సహకారంతో వసూళ్ల పర్వానికి తెరలేపిన అధికారులు
- జీ+2కే అనుమతి ఉన్నా.. ఆరు అంతస్తులు కడుతున్న వైనం
- ఇప్పటికే ఆడిట్‌లో బయటపడిన రూ.2.59కోట్ల అక్రమాల

జిల్లాలో ఉత్తమ నగరపంచాయతీగా ఎంపికై నాగర్‌కర్నూల్ అవినీతిలోనూ నంబర్ వన్‌గా దూసుకెళ్తోంది. ఇప్పటికే రెండేళ్ల ఆడిట్‌లో రూ.2.59కోట్ల అవినీతి జరిగినట్లు బయటపడింది. అభివృద్ధి పనులతో పాటు పట్టణంలో బహుళ అంతస్తుల నిర్మాణంలోనూ అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. జీ ప్లస్ 2కే అనుమతి ఉన్నా.. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై ఆరు అంతస్తులు కడుతున్నా.. సిబ్బంది చూసీచూడనట్లు

సాక్షి, నాగర్‌కర్నూల్: జిల్లాకేంద్రం పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణంలో నగరపంచాయతీ సిబ్బంది భారీ అవినీతికి పాల్పడుతోంది. టౌన్ ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు, సెల్లార్ల నిర్మాణాలు జరుగుతున్నా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. 2014–15లో ఆన్‌లైన్ అనుమతులు లేని సమయంలో ఇక్కడి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించి, భవన నిర్మాణదారులతో పెద్దమొత్తంలో అనుమతులు ఇప్పిస్తామంటూ డబ్బులు కొల్లగొట్టారు. నగర పంచాయతీలోని ఒకరిద్దరు తాత్కాలిక సిబ్బందిని అడ్డం పెట్టుకుని అధికారులు వసూళ్లపర్వానికి తెగబడ్డారు. వీరిని నమ్మి డబ్బు ముట్టజెప్పిన వారికి నేటికీ అనుమతులు రాక లబోదిబోమంటున్నారు.
భవనాలకు ప్రమాణాలు కరువు
జిల్లాకేంద్రంలో ప్రధాన

మిగతా 2వ పేజీలో ▶

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, నాగర్‌కర్నూల్: జిల్లాకేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారుల వెంట నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాల యజమానులకు నగర పంచాయతీ అధికారులు బుధవారం నోటీసులు జారీ చేశారు. 'అవినీతిలోనూ నం.1' అనే శీర్షికతో మంగళవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణంలో నూతన గృహ నిర్మాణాల కోసం మొత్తం 199 దరఖాస్తులు రాగా అందులో 160 దరఖాస్తులకు అనుమతించినట్లు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను గుర్తిస్తున్నామని, మొదటి విడతగా 12మందికి నోటీసులిచ్చామని అన్నారు. వారిలో వి.వేణుగౌడ్, జయశంకర్‌గౌడ్, ఎస్‌వీ నిరంజన్‌గౌడ్‌కు చెందిన భవనం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున వారికి నోటీసులు పంపామన్నారు. పి.విజయలక్ష్మి, తిప్ప బాలకిష్టమ్మ, డి.మధుసూదన్, తెప్ప పద్మమ్మ, ఆర్.రామకృష్ణ, ఎన్.అరుణ, పోలిశెట్టి అర్చన, బి.పాషా, ఎండీ అబ్దుల్ ఖాదర్, సర్దార్ అలీ, రేవతమ్మలకు మొదటి విడతగా బుధవారం నోటీసులు పంపించినట్లు టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ చెప్పారు. పట్టణంలో మరికొన్ని చోట్ల అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నారని, వీరంతా టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం చేయడమే కాక అనుమతి లేకుండా భవన నిర్మాణం చేపట్టారని ఆయన అన్నారు. జిల్లాకేంద్రంలో టౌన్ ప్లానింగ్ నిబంధనలు కచ్చితంగా అమలు పరుస్తామని, ఇలాంటి అక్రమ కట్టడాలు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని ప్రసాద్ కోరారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపించండి..



రసాయన పదార్థాలతో తయారుచేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయకచవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి . మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి మాకు వాట్సాప్ చేయండి. ఫొటోతో పాటు మీ పేరు, చిరునామా కూడా పంపించండి.

ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

వాట్సప్ నంబర్ : 9441543232

మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడుదాం: ఏఎస్పీ అనసూయ

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లావ్యాప్తంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడుదామని జిల్లా అడిషనల్ ఎస్పీ అనసూయ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక లహరీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 25నుంచి వినాయక చవితి ఉత్సవాలు జిల్లావ్యాప్తంగా జరుగుతాయని, నిమజ్జనానికి ముందే బక్రీద్ పండుగ వస్తుందని ఆమె గుర్తుచేశారు. పండుగలు మతాలకతీతంగా జరుపుకోవాలని, శాంతి సౌభ్రాతృత్వంలో మెలిగి ఎలాంటి అలజడులు లేకుండా నిర్వహించుకునేందుకు ఆయా మంటపాల నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో మంటపాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా ఉన్న సిబ్బందిని నియమిస్తున్నామని, పోలీసులకు సహకరించాలన్నారు. డీజేకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతి ఉండదన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసమూర్తి, జెడ్పీటీసీ కొండా మణెమ్మ, ఎలక్ట్రిసిటీ ఏఈ, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

2.06లక్షల మందికి బతుకమ్మ చీరలు

డీఎస్‌ఓ మోహన్‌బాబు

కొల్లాపూర్‌రూరల్: జిల్లాలో 2లక్షల 6వేల మంది మహిళలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా బతుకమ్మ చీరలను త్వరలో పంపిణీ చేస్తున్నామని డీఎస్‌ఓ మోహన్‌బాబు అన్నారు. బుధవారం కొల్లాపూర్‌లోని డీటీ రమణతో కలిసి గోదాంలకు సంబంధించిన స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను విజయవంతంగా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా పేద మహిళలందరికీ బతుకమ్మ చీరలు అందిస్తామన్నారు. జిల్లాకు 52,421 గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయని, వాటిలో ఇప్పటివరకు 15,210 కనెక్షన్లను సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. మిగతా వాటిని కూడా జిల్లావ్యాప్తంగా సరఫరా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

అచ్చంపేట రూరల్: హైదరాబాద్ సంస్థాన విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభిలాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీఓ అమరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభిలాష్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానానికి సెప్టెంబర్ 17, 1948న నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో సెప్టెంబర్ 17న స్వాతంత్ర్య వేడుకలను నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఉత్సవాలను నిర్వహించకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం, బీజేపీ నాయకులు రఘు, బాలాజి, రమేష్‌రావు, ఆనంద్, శంకర్‌జీ, శ్రీనునాయక్, రామోజీ, శ్రీనివాసులు, రాఘవేందర్, సురేందర్, శివకుమార్, రాకేష్, చారి, సైదులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది పనితీరు భేష్


టీకాల పంపిణీని పరిశీలిస్తున్న ఈకే నారాయణ్ లాంసాల్

నాగర్‌కర్నూల్ / రూరల్/ కందనూలు: యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధుల బృందం బుధవారం జిల్లాలో పలు గ్రామాల్లో మీజిల్స్, రుబెల్లా టీకాల పంపిణీని పరిశీలించారు. బిజినేపల్లి మండలం లట్టుపల్లి ఆరోగ్యకేంద్రం పరిధి లోని మంగనూలు ఉపకేంద్రంతో పాటు ఉయ్యాలవాడ, నాగర్‌కర్నూల్ పట్టణంలోని పలు పాఠశాలల్లో కొనసాగుతున్న టీకా పంపిణీని యూనిసెఫ్ అధికారి డాక్టర్ ఈకే నారాయణ్ లాంపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించి ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆరోగ్య సిబ్బంది పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఎంఆర్ టీకా వల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను రక్షించుకోవచ్చని అన్నారు. అనంతరం టీకా వేసే విధానాన్ని, ఉపకేంద్రాల్లో టీకాల నిల్వలు, పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి దీపక్, యూనిసెఫ్ బృందం ప్రతినిధి మోమిన్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటదాసు, ఇమ్యూనైజేషన్ అధికారి సాయినాథ్‌రెడ్డి, రంగస్వామిరెడ్డి, విద్యాసాగర్, సూపర్‌వైజర్ చారి, హెల్త్ ఎడ్యుకేటర్ ఓ.శ్రీను, విద్యాసాగర్, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రమీళ, తదితరులు పాల్గొన్నారు.

390ఎకరాల సేకరణే లక్ష్యం: జేసీ


వీసీలో మాట్లాడుతున్న జేసీ సురేందర్‌కరణ్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: దళితుల భూ పంపిణీ పథకం కోసం 390ఎకరాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 121 ఎకరాలు సేకరించినట్లు జేసీ వీఎల్ సురేందర్‌కరణ్ పేర్కొన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్సీ కార్పొరేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా అన్ని జిల్లాల జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీలకు భూ పంపిణీ కోసం జిల్లా యంత్రాంగం భూసేకరణ కోసం పట్టాదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటుందన్నారు. ఎకనమిక్ సపోర్ట్ స్కీం కింద 2013–14 నుంచి 2015–16 వరకు 1903యూనిట్లు మంజూరు చేయగా 386 యూనిట్లకు ఫొటోలు అప్‌లోడ్ చేసినట్లు చెప్పారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో 51 దుకాణాలకు 45 లబ్ధిదారుల వాడకంలో ఉన్నాయన్నారు. గుడుంబా అమ్మకం దారులకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి అశోక్‌బాబు, డీపీఆర్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు


బల్మూర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న జెడ్పీ సీఈఓ కొమరయ్య

బల్మూర్/ ఉప్పునుంతల: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు సమయపాలన పాటించని అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని జెడ్పీ సీఈఓ కొమరయ్య హెచ్చరించారు. బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్ట్రార్‌ను పరిశీలించారు. ఎంఈఓ రామారావు ఈనెల 14 నుంచి, పీఆర్ఏఈ రాబర్ట్ 16వ తేదీల నుంచి విధులకు హాజరు కానట్లు గుర్తించారు. వెంటనే వారికి మెమోలు జారీ చేయాలని ఎంపీడీఓ రాజేందర్‌సింగ్‌ను ఆదేశించారు. విధులకు అలస్యంగా వచ్చే సిబ్బంది వివరాలను తనకు అం దించాలని ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లుకు సూచించారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో మొక్కను నాటారు. అంతకు ముందు ఉప్పునుంతల ఎంపీడీఓ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ సందర్శించి, రికార్డులు పరిశీలించారు. ఎంపీడీఓ లక్ష్మణ్‌రావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విధులకు హాజరు కాని ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు హాజరు కాని సూపరింటెండెంట్ దేవన్న, జూనియర్ అసిస్టెంట్ ఫిరోజ్‌కు మెమో ఇవ్వాలని ఎంపీడీఓను ఆదేశించారు.

ఉమామహేశ్వరుడి సన్నిధిలో...

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో బుధవారం జెడ్పీ సీఈఓ కొమరయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్, అర్చకుడు వీరయ్యశాస్త్రి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పాపనాశిని గుండం వద్ద స్నానమాచరించి గణపతిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, శివుడికి అభిషేకాలు చేశారు. అనంతరం సీఈఓను ఘనంగా సన్మానించారు. ఆలయ చరిత్ర గురించి చైర్మన్ కందూరు సుధాకర్ వివరించారు. అనంతరం ఆయన అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

- పనికి తగ్గ వేతనాలు లేక ఇబ్బందులు
- తమ గోడు పట్టించుకోని ప్రభుత్వం
- రోజువారీ కూలీల కన్నా అధ్వానం

స్వీపర్ల వెట్టిచాకిరీ

లింగాల: తమ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రమకు తగ్గ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆయా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 16మంది స్వీపర్లు పని చేస్తున్నారు. 1991నుంచి పని చేస్తున్నారు. ఏళ్ల గడుస్తున్నా వేతనాలు పెరుగక అవస్థలు పడుతున్నారు.



లింగాల ప్రాథమిక పాఠశాల

యని స్వీపర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. అర్ధాకలితో కుటుంబాలను పోషించుకుంటామన్న కష్టంగా ఉందని ఆందోళన చెందుతున్నారు.

కుటుంబాలను పోషించుకోవడం ఎలా?

రూ.75నుంచి నెల వారి వేతనంతో పని చేస్తు ఉండగా కొన్నేళ్ల తర్వాత రూ.1623 వరకు వేతనం పెరిగి ఆగిపోయిందని వాపోతున్నారు స్వీపర్లు. ప్రతి రోజు వ్యవసాయం, ఇతర పనులకు కూలీకి వెళ్లితే రూ.300 వరకు వస్తుందని, కానీ మా బతుకులు మాత్రం దుర్భరంగా తయారయ్యా

వేతనాలు పెంచినట్లు సమాచారం వస్తుంది

స్వీపర్ల వేతనాలు రూ.4వేల వరకు పెంచినట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సమాచారం రాలేదు. ప్రస్తుతం రూ.1623మాత్రమే వేతనాలు వస్తున్నాయి. *– బి.పాండు, ఎంఈఓ, లింగాల*

సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగుల వేతనాలు పెంచుతూ వస్తుందని, కానీ తమ విషయంలో పట్టించుకోవడం లేదని స్వీపర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వెళ్లి గదులను, ఆవరణను శుభ్రం చేయడం, గంట కొట్టడం, విద్యార్థులకు తాగేందుకు నీరు తెచ్చి ఉంచడం లాంటి పనులు చేయాల్సి వస్తుందని వాపోయారు. ఇన్ని రకాల పనులు చేస్తున్నా వేతనం మాత్రం సక్రమంగా లేదని వాపోతున్నారు. ఇచ్చే కొద్ది పాటి వేతనం కూడా నెలనెలా ఇవ్వరని, మూడు లేదా ఆరు నెలలకు ఒక మారు ఇస్తే బతికేది ఎలా అని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కాపాడాలని స్వీపర్లు కోరుతున్నారు.

బైపాస్‌ను కమ్ముకున్న కంపచెట్లు



లింగాలలోని మూడో వార్డులో కంపచెట్లతో ఉన్న బైపాస్ రోడ్డు

లింగాల: మండల కేంద్రంలోని మూడో వార్డులో ఉన్న బైపాస్ రోడ్డు కంపచెట్లతో మూసుకపోవడంతో రాక పోకలకు ఇబ్బంది మారింది. ఈ రోడ్డు మార్గంలో ఉన్న చెట్లను తొలగించాలని, గ్రామ పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

లోకల్ వాయిస్

బంజార వాడ రోడ్డుకు మరమ్మతు చేయండి



లింగాల: మండల కేంద్రంలోని బంజార వాడలో ఉన్న ప్రధాన మార్గం గుంతలు ఏర్పడి బురదమయంగా మారింది. కలెక్టర్ హామీ ఇచ్చిన మరమ్మతు చేయించలేదు. రోడ్డు మరమ్మతు చేయించి రాక పోకలకు ఇబ్బందులను తొలగించాలి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. *– దేవేందర్, లింగాల*

జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి



లింగాల: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పై చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ స్పందించి జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి. *– నన్నాయిల అశోక్, లింగాల*

వెనకబడిన విద్యార్థుల స్థాయిని పెంచాలి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా మానిటరింగ్ సభ్యులు

అచ్చంపేట రూరల్: చదువుల్లో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్థాయిని పెంచేలా కృషి చేయాలని జిల్లా మానిటరింగ్ సభ్యుడు కందూరి బాల్‌రాజు కోరారు. బుధవారం పట్టణంలోని ఏయూపీఎస్ పాఠశాలలో శ్రీ ఆర్స్ అమలుపై జిల్లా మానిటరింగ్ టీం సందర్శించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, శ్రీ ఆర్ఎస్‌కు సంబంధించిన ప్రశ్నపత్రాలు, డైరీలు, గ్రూపులను పరిశీలించారు. శ్రీ ఆర్స్ నిర్వహించే 60రోజుల్లో విద్యార్థుల స్థాయిని అన్ని సబ్జెక్టులలో పెంచాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంచంద్రం, ఉపాధ్యాయులు సోమ సాయిబాబు, రామకృష్ణారెడ్డి, లక్ష్మి, నాజియా పాల్గొన్నారు.

కొత్తకుంటపల్లికి బస్సు ప్రారంభం

లింగాల: మండలంలోని కొత్తకుంటపల్లికి ఆర్టీసీ బస్సు రాక పోకలకు అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం స్థానిక సర్పంచ్ బాలరాజుగౌడ్ బస్సు రాక పోకలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అచ్చంపేట నుంచి రెండు ట్రిప్పులు బస్సు వస్తుందని, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, డీఎం నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న సర్పంచ్ బాలరాజుగౌడ్

17వ మహాసభకు తరలిన తాపీ మేస్త్రీలు



అచ్చంపేట నుంచి బయలు దేరిన మేస్త్రీలు

అచ్చంపేట: హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగే 17వ భవన నిర్మాణ, తాపీ మేస్త్రీల కార్మిక సంఘం మహాసభకు అచ్చంపేట నుంచి భారీ సంఖ్యలో మేస్త్రీలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పి.హరిశ్చంద్ర మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు అందరం కలిసి కట్టుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతుందని, భవన నిర్మాణ కార్మికుల హక్కులను సాధించడంలో ముందంజలో ఉన్నామని చెప్పారు. వీరికి మద్దతుగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మంగ్యానాయక్‌తో పాటు తరలివెళ్లిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యం, సాంబశివ, సిమాన్, బాలస్వామి పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నాణ్యమైన విద్యనందిస్తున్నాం

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. భగవంతాచారి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి కో-ఎడ్యుకేషన్ ప్రారంభించామని మంచి ఫలితాలను రాబట్టనున్నామని తెలిపారు. 2017–18 విద్యా సంవత్సరం నుంచి కొత్త కోర్సులను ప్రారంభించామని తెలిపారు. డెయిరీ, జీఎంఎల్‌టీ కోర్సులను బోధించటకు అర్హులైన గెస్టు లెక్చరర్ల నుంచి దరఖాస్తులను ఈనెల 28వరకు తీసుకుంటామన్నారు. ఎంఎల్‌టీ బోధించేందుకు గెస్టు లెక్చరర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

పైపులైన్ పనులు ప్రారంభం

మన్ననూర్:తాగునీటి సౌకర్యం మెరుగు పరిచేందుకు 14వ వార్షిక ప్రణాళిక ద్వార గ్రామ పంచాయతీకి మంజూరైన నిధులతో ఏర్పాటు చేసిన పైపులైన్ పనులను బుధవారం సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు ప్రారంభించారు. గతేడాది చింతల చెరువులో వేసిన బోరు నుంచి మోటారు పాయింట్ వరకు 900 మీటర్ల మేర లైన్ వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్కడి నుంచి ఇప్పటికే ఉన్న పైపులైన్ ద్వారా ఐటీడీఏ సమీపంలోని ఓవర్ హెడ్ ట్యాంకుకు నీటిని తరలిస్తామని తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

అచ్చంపేట రూరల్: వసతిగృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని సందర్శించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వసతిగృహంలో కిటికీలు, తలుపులు లేవని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వార్డెన్ నిర్లక్ష్యంగా ఉండటం తగదన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, నాగార్జున్, లక్ష్మణ్, రామాంజనేయులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
మన అచ్చంపేట
నాగర్‌కర్నూల్
గురువారం । ఆగస్టు । 24 । 2017



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : జయ జానకి నాయక

సత్యలక్ష్మి : లై

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 22న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలను ఏఎన్ఎంలు శాంతకుమారి, పద్మ వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తిరుపతయ్య, ఉపాధ్యాయులు రజిత, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



టీకా వేసినట్లు విద్యార్థికి పత్రం అందజేస్తున్న సర్పంచ్

నల్లమల యోగా గురువుకు ధ్రువపత్రం



శ్రీధర్‌జీ నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న సాల్వాచారి

అచ్చంపేట రూరల్: నల్లమల ప్రాంతంలో గత 10 సంవత్సరాల నుండి యోగాలో శిక్షణలు ఇస్తూ పలువురి మన్ననలు పొందిన అచ్చంపేటకు చెందిన సాల్వాచారికి హైదరాబాద్‌లో జరిగిన యోగా గురువుల శిక్షణలో యోగా గురువుగా సర్టిఫికెట్‌ను పతంజలి యోగా సమితి ఉమ్మడి రాష్ట్రాల ప్రభారి శ్రీధర్‌జీ అందజేశారు. ఈ సందర్భంగా కోట కిషోర్, పులిజాల యాదగిరి, గుజ్జరి నర్సింహ, బలమూరి సందీప్‌రెడ్డి, అంజి, రామకృష్ణ, సాయిబాబు హర్షం వ్యక్తం చేశారు.

Zone Guide

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో గురువారం సాయంత్రం రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు రక్షిత మహిళా సొసైటీ అధ్యక్షురాలు చేపూరి జయమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేసుకుని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటు పడుదామన్నారు.

26న విద్యార్థులకు క్రీడాపోటీలు

అచ్చంపేట రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ చందునాయక్, పీడీలు స్వరూప, మల్లయ్య, వెంకటేష్, రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, 17 బాల, బాలికలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు పాఠశాల బోనఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్సులతో హాజరు కావాలని వారు కోరారు.

గణపయ్య సందడి!

- అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు
- మండపాల ఏర్పాట్లలో నిర్వాహకులు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

అచ్చంపేట/అచ్చంపేట రూరల్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో వినాయక విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి. ఈనెల 25న వినాయక చవితి ఉండటంతో విగ్రహాలను కొనుగోలు చేయడానికి వివిధ గ్రామాల నుంచి ఉత్సవాల నిర్వాహకులు పట్టణానికి తరలివస్తున్నారు. గత పదేళ్ల నుంచి కళాకారులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విగ్రహాల తయారీకి శ్రీకారం చుట్టారు. ఏటేటా వివిధ రకాల వినాయక విగ్రహాలను తయారు చేస్తూ చూపరులను ఆకట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా వినాయ ఉత్సవాలకు పలు ఉత్సవ కమిటీలు పట్టణంలో మండపాలను ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమై ఉన్నారు. పోటాపోటీగా మండపాలను వివిధ ఆకృతుల్లో ఏర్పాటు చేయడానికి ఆయా ఉత్సవ కమిటీలు ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా గతేడాది కన్నా ఈ ఏడాది విగ్రహాల రేట్లు భారీగా పెరగడంతో ఉత్సవ కమిటీలు కొనుగోలు విషయంలో కొంతవరకు ఆసక్తి కనబర్చడం లేదు. అలాగే అలంకరణ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.



అమ్మకానికి సిద్ధంగా మట్టి వినాయకులు



విక్రయానికి సిద్ధంగా అలంకరణ వస్తువులు



ముస్తాబవుతున్న మండపం

ఇంటర్వ్యూ

విద్యా ప్రమాణాలు పెంపునకు కృషి

పద్మజ్యోతి, ప్రత్యేకాధికారి

(అంశం: కస్తూర్బా బాలికల విద్య)



లింగాల: బాలికల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు స్థానిక కస్తూర్భా బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారి పద్మజ్యోతి అన్నారు. బుధవారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: విద్యాలయంలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారు.?

జవాబు: మొత్తం 198 మంది విద్యార్థినులు ఉన్నారు.

ప్రశ్న: విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: ప్రస్తుతం 3ఆర్స్ ప్రోగ్రామ్ కింద గణితం, తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లపై పూర్తిస్థాయిలో పట్టు సాధించేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకోసం తరగతుల వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అలాగే విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలిస్తున్నాం.

ప్రశ్న: పదో తరగతి విద్యార్థినులపై మీరు ఎలాంటి శ్రద్ధ చూపుతున్నారు.?

జవాబు: ప్రతి రోజు సాయంత్రం స్టడీ అవర్స్‌ను ఏర్పాటు చేశాం.

ప్రశ్న: క్రీడల పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం. ప్రతి రోజు ఉదయం 5.30నుంచి వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తున్నాం.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఉప్పునుంతల రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు పాదచారులు కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ద్విచక్ర, ఇతర వాహనాలు వేగంగా వచ్చి విద్యార్థులను ఢీకొట్టి గాయపరుస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఓ ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి సైకిల్‌పై వెళ్తున్న విద్యార్థిని ఢీ కొట్టాడు. విద్యార్థిని రోడ్డుపై పడికుడి కాలుకు తీవ్రగాయమైంది. ఈ రోడ్డుకు సమీపంలో నాలుగు పాఠశాలలు, ఒక కళాశాల ఉండటంతో రోడ్డు రద్దీగా ఉంటుంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పాదచారులు కోరుతున్నారు.

పనులు నాణ్యతగా చేయాలి



పనులను పరిశీలిస్తున్న తులసీరాం

అచ్చంపేట రూరల్: నగరపంచాయతీ పరిధిలో చేయబోయే అభివృద్ధి పనులను నాణ్యతగా చేయాలని నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం కోరారు. బుధవారం పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో నిర్మిస్తున్న నూతన మురుగు కాల్వను పరిశీలించారు. క్యూరింగ్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అన్వర్, శేఖర్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు పీఆర్‌టీయూ రాజీలేని పోరాటం



ఉప్పునుంతల: సభ్యత్వాలు చేయిస్తున్న నాయకులు

ఉప్పునుంతల: సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని పీఆర్‌టీయూ రాజీలేని పోరాటం సాగిస్తుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు పురుషోత్తం, కట్టా నర్సింహరెడ్డి, మల్లికార్జున్, ఎన్. నర్సింహరెడ్డి, దశరథం, వెంకటేశ్వర్‌రావు, విజయకుమార్, జంగయ్య, బస్వయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ లక్ష్మణ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన వారిలో నారాయణ, వెంకటయ్య, మహబూబ్ అలీ, కృష్ణయ్య, ఈశ్వర్, లలిత, లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ రవి తదితరులు ఉన్నారు.

మహాధర్నా వాల్ పోస్టర్ల విడుదల

లింగాల: సీపీఎస్ కొత్త విధానం రద్దు కోరుతూ సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా వాల్ పోస్టర్లను బుధవారం లింగాలలో పలు ఉపాధ్యాయ సంఘాలు విడుదల చేశాయి. ఈ సందర్భంగా సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌నారాయణరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటిన జరిగే మహాధర్నాలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్, శ్రీనివాసులు, ఖలీలు, శివయ్య, రామకృష్ణ, అస్రఫ్, పరశురాములు, జంగయ్య, రవికుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ల విడుదల

పదర: పెన్షన్ విద్రోహ దినం పోస్టర్లను ఎంఈఓ బాలకిషన్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జే.మోతీలాల్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీని పెన్షన్ విద్రోహుల దినంగా ప్రకటించాలని కోరారు. పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సెప్టెంబర్ ఒకటిన కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే సామూహిక ధర్నాలో నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు విజయామోహన్, జైపాల్, ధన్‌సింగ్, కృష్ణయ్య, నానకమ్మ, నిరంజన్ చందులాల్, శ్రీను పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలు.. అందని ద్రాక్షే!

- ఇబ్బందులు పడుతున్న బొల్లారం నిర్వాసిత ప్రజలు
- ఏళ్లు గడుస్తున్నా.. పట్టించుకోని పాలకులు
- మంత్రి చొరవచూపి పట్టాలివ్వాలని మొర

కొల్లాపూర్‌రూరల్: ఎర్రగట్టు సమీపంలో నివాసం ఉంటున్న బొల్లారం ప్రజలకు ఏళ్లు గడుస్తున్నా ఇళ్ల పట్టాలు అందని ద్రాక్షగానే మిగిలాయి. 1982లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో బ్యాక్‌వాటర్ వచ్చి బొల్లారం పూర్తిగా మునిగిపోయింది. ఆనాటి పాలకులు, అధికారులు ఎల్లూరు పంచాయతీ పరిధిలోని ఎర్రగట్టు దగ్గర రిజర్వ్ ఫారెస్ట్‌కు సంబంధించిన ఏడెకరాల పొలంలో ఇళ్లు నిర్మించుకోవాలని చెప్పారు. అప్పటి నుంచి గుడిసెల్లోనే నివాసం ఉంటున్నారు. ఫారెస్ట్ అధికారులు ప్రతిసారీ ఇబ్బందులకు గురిచేస్తూ.. రిజర్వ్ ఫారెస్ట్‌లో ఇళ్లు కట్టుకోవడం చట్ట విరుద్ధమని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.దాదాపు 40ఏళ్లయింది. ఇటీవల మానవ హక్కుల కమిషన్‌కు గ్రామస్తులంతా కలిసి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం అధికారులు గ్రామాన్ని సందర్శించి ఇళ్లను పొజిషన్ ఆధారంగా సర్వే చేశారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని చెప్పారు. మూడు, నాలుగు నెలలు గడుస్తున్నా నేటి వరకు ఎలాంటి సమాచారం రాలేదు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా ఇళ్లకు పట్టాలివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మంత్రి జూపల్లి ప్రత్యేక చొరవచూపి గ్రామస్తులను ఆదుకుని నివాసగృహాలకు పట్టాలిప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఎర్రగట్టు దగ్గర గృహాలు

మరోసారి నిర్వాసితులమవుతామని ఆవేదన

పాలమూరు ప్రాజెక్టుకు సంబంధించిన నార్లాపూర్ రిజర్వాయర్ గ్రామానికి దగ్గరలో నిర్మాణం చేస్తున్నారు. ఇక్కడ కూడా మరోసారి నిర్వాసితులమయ్యే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాక్ వాటర్‌లో మునిగిపోయి సర్వస్వం కోల్పోయి మూడు, నాలుగు ఎకరాల ఫారెస్ట్ భూమి సాగు చేసుకుని అనుభవిస్తూ పొట్టపోసుకున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పొలాల్లో ఫారెస్ట్ అధికారులు చెట్లు పెడతామని పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇళ్లకు పట్టాలివ్వాలి



ఎర్రగట్టుబొల్లారం నిర్వాసితులకు ప్రభుత్వం పట్టాలివ్వాలని కోరుతున్నా. ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఇళ్లు నిర్మించుకున్నారని ప్రతిసారి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఉన్నతాధికారులు, మంత్రి స్పందించి పట్టాలిప్పించాలి. *– నాగరత్నం,* బొల్లారం

మంత్రి స్పందించి ఆదుకోవాలి



మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుని బొల్లారంలో నివాసం ఉంటున్న తమను ప్రత్యేక చొరవ తీసుకుని పట్టాలిప్పించాలి. ఫారెస్ట్ భూములు వ్యవసాయం కోసం శిస్తు చేసుకుని అనుభవిస్తున్న భూములకు కూడా పట్టాలిప్పించాలి. *– నిరంజన్,* బొల్లారం

మట్టి విగ్రహాలనే వాడుదాం

కొల్లాపూర్: వినాయక చవితి వేడుకల్లో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీపీ నిరంజన్‌రావు, మంత్రి పీఏ జూపల్లి రామారావు కోరారు. మట్టి గణపతులను ఏర్పాటు చేయాలని కోరుతూ.. లక్ష్మీ ఫొటోస్టూడియో నిర్వాహకులు కట్టాశ్రీనివాస్ రూపొందించిన కరపత్రాలను వారు బుధవారం ఆవిష్కరించారు. మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు ఫొటో స్టూడియో వద్ద ఉచితంగా అందించనున్నట్లు కట్టా శ్రీనివాసులు ప్రకటించారు. విగ్రహాలను పంచేందుకు ముందుకు వచ్చిన శ్రీనివాసులును నాయకులు అభినందించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాముడు, మహెబూబ్‌పాష, మహేష్, లక్ష్మణ్, మురళి, అన్వర్‌పాష, కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరంలో ఇందిరమ్మ ఇళ్లను తహసీల్దార్ వెంకటరమణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుని బిల్లులు పెండింగ్‌లో ఉన్నవారి ఇళ్లను పరిశీలించారు. ఇళ్లను నిర్మించుని, నిర్మించని వారి వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. నిజమైన అర్హులకు పెండింగ్ బిల్లులు వచ్చే అవకాశం ఉందన్నారు. పరిశీలనలో వీఆర్వో సత్యం, మల్లేశ్వరం గ్రామస్తులు పాల్గొన్నారు.

వృథాగా మినీట్యాంకు



గేమ్యానాయక్‌లో వృథాగా మినీట్యాంకు

కొల్లాపూర్‌రూరల్: గేమ్యానాయక్ తండాలో ప్రభుత్వం నిర్మించిన మినీ వాటర్‌ట్యాంకు వృథాగా మారింది. తండా ప్రజలకు మంచినీరు అందించేందుకు నాలుగేళ్ల క్రితం నిర్మించారు. నీటిని సరఫరా చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుతోంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

న్యూస్ బాక్స్

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

పెద్దకొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం 2004నుంచి ఉద్యోగులకు కల్పించిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సాయిప్రకాష్‌రెడ్డి బుధవారం తెలిపారు. సీపీఎస్ విధానం రద్దు చేసి ఉద్యోగులకు పాత పించన్ విధానం అమలు చేయాలని కోరారు. ఉద్యోగులంతా పోరాటం చేసి పాతపించన్ విధానాన్ని అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

సరుకులు సకాలంలో అందించాలి

కోడేరు: రేషన్ సరుకులను ప్రతి డీలర్ లబ్ధిదారులకు సకాలంలో సరఫరా చేయాలని.. లేకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ కృష్ణయ్య హెచ్చరించారు. బుధవారం మండలంలోని సింగాయిపల్లి, మాచుపల్లిలో రేషన్ సరుకుల పనితీరును పరిశీలించారు. రేషన్ సరుకులను ప్రతి లబ్ధిదారునికి సకాలంలో పంపిణీ చేసే బాధ్యత డీలర్లపై ఉందన్నారు. వీఆర్వో వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కోడేరు: ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాకేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో నిర్వహించిన సమవేశానికి మండల కేంద్రంతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, బావాయిపల్లి, నాగులపల్లి నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుంచి పెద్దఎత్తున జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు.

రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

కోడేరు: మూడో విడత రుణమాఫీని రైతులకు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటస్వామినాయుడు తదితరులు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. రుణమాఫీ ప్రకటించి మూడేళ్లు కావస్తున్నా నేటికీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి రుణమాఫీ చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాలో జమచేయాలని, గతేడాది ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులు కూడా అందించాలని కోరారు.

లోకల్ వాయిస్

బత్తాయి రైతులను ఆదుకోవాలి



కొల్లాపూర్‌రూరల్: అంకిరావుపల్లిలో బత్తాయి పంటను సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఈ ఖరీఫ్ సీజన్‌లో అంకిరావుపల్లిలోనే 30 ఎకరాల్లో బత్తాయిని సాగు చేయడం జరిగింది. ఏడాది గడిచినా దిగుబడి రాలేదు. ప్రభుత్వం స్పందించి తోటల సాగులో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.
– శ్రీనివాస్‌రెడ్డి, రైతు, అంకిరావుపల్లి

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



మండలంలోని కుడికిళ్లలో గ్రామానికి నీటిని సరఫరా చేసే ట్యాంకుల వద్ద అపరిశుభ్రంగా మారింది. శుభ్రం చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా బురదమయంగా మారి ట్యాంకుల ద్వారా నల్లాలకు సరఫరా అయ్యే పైపులలో మురుగునీరు కలుస్తుంది. *– నాగరాజు,* కుడికిళ్ల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



కొల్లాపూర్‌లో

వెంకటేశ్వర: జయ జానకి నాయక

సత్యసాయి: నేనే రాజునేనే మంత్రి

సాక్షి
నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు | 24 | 2017

మన కొల్లాపూర్



సైడ్‌కాల్వల నిర్మాణానికి భూమిపూజ

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని పాతయాపట్లలో సైడ్‌కాల్వల నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేసినట్లు సర్పంచ్ సీతారాంనాయక్ తెలిపారు. 14వ ఫైనాన్స్ నిధుల నుంచి 55మీటర్ల దూరం బీసీ కాలనీలో సైడ్ కాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎ స్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద అన్ని వీధుల్లో సైడ్ కాల్వలు, సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు జహగీర్ తదతరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న సర్పంచ్ సీతారాం నాయక్ →



క్రీడలతో శారీరక, మానసిక ఎదుగుదల

కొల్లాపూర్: క్రీడలతో శారీరక, మానసిక ఎదుగుదలలో పురోగతి ఉంటుందని ఎంపీపీ నిరంజన్‌రావు, జెడ్పీటీసీ హన్మంతునాయక్ అన్నారు. బుధవారం కొల్లాపూర్‌లోని మినీస్టేడియంలో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. మండలంలోని 16 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీతోపాటు, ఎస్ఐ వెంకటసత్యనారాయణ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో స్నేహపూరిత వాతావరణం పెరుగుతుందన్నారు. చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా లభిస్తాయని వివరించారు. మెరుగైన ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఎంఈఓ శ్రీనివాసచారి వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఎక్బాల్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పోటీలను పీఈటీలు రాధాకృష్ణ, గోపాల్‌సింగ్, రామన్‌గౌడ్, నర్సింహారెడ్డి, జయప్రకాష్ తదితరులు పర్యవేక్షించారు.





కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు, విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ శ్రీనివాసచారి

Zone Guide

26న మండల స్థాయి పోటీలు

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 26న మండల స్థాయి పోటీలు స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించనున్నట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ పోటీలలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14–17ఏళ్లలోపు విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పోటీల లో పాల్గొనే విద్యార్థులు ఆయా పాఠశాలలో హెచ్‌ఎంల చేత భోనఫైడ్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.

ఇంటర్వ్యూ

పీఎం కృషి సంచాయ్ యోజనను సద్వినియోగం చేసుకోండి

– నాగరాజు, వ్యవసాయ అధికారి



కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని రైతులందరూ ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగరాజు పిలుపునిచ్చారు.

ప్రశ్న: ప్రధానమంత్రి కృషి సంసా యోజన పథకం వల్ల ఎలాంటి లాభం?

జ: ప్రధానమంత్రి కృషి సంసా యోజన పథకం వల్ల రైతుల పొలాల్లో ఫామ్‌పండ్స్, నీటికుంటలు, నీటిని ఎత్తిపోసే పరికరాలను సబ్సీడిగా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి.

ప్రశ్న: ఈ పథకం ఎప్పటినుంచి అమల్లోకి వస్తుంది?

జ: త్వరలోనే ఈ పథకం అమల్లోకి వస్తుంది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే రైతులకు ప్రచారం చేస్తాం.

ప్రశ్న: రైతులను ఎలా ప్రోత్సహిస్తున్నారు?

జ: ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులకు సేంద్రియ ఎరువులను వాడాలని ప్రోత్సహిస్తున్నాం.

ప్రశ్న: సేంద్రియ ఎరువులు వాడటం వల్ల ఎలాంటి లాభం?

జ: సేంద్రియ ఎరువులు వేసుకోవడం వల్ల రైతులు వేసుకున్న పంటల నుంచి అధిక లాభం వస్తుంది. రసాయనాల వల్ల నష్టమే ఎక్కువ.

ప్రశ్న: సేంద్రియ ఎరువులపై ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

జ: మండలాన్ని క్లస్టర్‌గా ఏర్పాటు చేసి 50మంది రైతులను ఎంపిక చేసి సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: గ్రామ విత్తనోత్పత్తి పథకం ఉద్దేశమేంటి?

జ: గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని రైతులతో విత్తనోత్పత్తి చేయిస్తున్నాం. ఆపథకం కింద సీడ్‌ను తయారు చేసి సరఫరా చేస్తున్నాం.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గోపీనాయక్

పెంట్లవెల్లి: మండలంలోని ఎంగంపల్లిలో నెలకొన్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గోపీనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పనులు చేసి ఎక్కడికక్కడ కాల్వలు తీసి అలాగే వదిలేశారని ఆరోపించారు. వాటిని పూడ్చకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గ్రామంలో నీటి సమస్య కూడా అధికంగా ఉందని.. సర్పంచ్ పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువైందని, ఫాగింగ్ చేయాలని కోరినా స్పందన లేదన్నారు. అధికారులు పట్టించుకుని తమ సమస్యలను తీర్చాలని కోరారు. గోపినాయక్, గోపాల్‌నాయక్, బాలునాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

భూ పంపిణీ చేయాలని తహసీల్దార్‌కు వినతి

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని మొలచింతలపల్లిదళితులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మూడెకరాల భూమిని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలియాదవ్ మట్లాడుతూ మొలచింతలపల్లి నల్లమల అడవికి సమీపంలో ఉందని, అక్కడున్న దళితులకు భూములు లేక నిరుపేదలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వంమూడెకరాల భూమినిస్తామని ఇప్పటి వరకు ఒక్క ఎకరా కూడా పంచలేదన్నారు. మొలచింతలపల్లిలో ఉన్న దళితులకు ఒక్కొక్కరికి మూడెకరాల భూమినిచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాస్కర్, కాంగ్రెస్ మండల కార్యదర్శి నిరంజన్, గ్రామ దళితులు పాల్గొన్నారు.

‘సంక్షేమ పథకాల్లో అర్హులకు అన్యాయం’

కొల్లాపూర్: సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం మండలంలోని మొలచింతలపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలియాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్‌తో పాటు పలువురు పర్యటించారు. దళిత, చెంచు కాలనీల్లో తిరిగి, స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మొలచింతలపల్లిలో దళితులు, చెంచులతో పాటు, బీసీలలో చాలామందికి పక్కా ఇళ్లు లేవన్నారు. వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. గ్రామసభ నిర్వహించకుండానే మూడెకరాల భూపంపిణీకి దళితుల జాబితాను అధికార పార్టీ నాయకులు రూపొందించారన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఈ అంశాన్ని కలెక్టర్‌కు కూడా నివేదిస్తామన్నారు. అధికారులు స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామన్నారు. కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ, హుజూర్ శ్రీనివాసులు, భాస్కర్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి: ఎస్టీయూ 70వ వసంతాల ఉద్యమం కరపత్రాలను మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో బుధవారం ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 27న నాగర్‌కర్నూల్‌లో ఎస్టీయూ 70వ వసంతాల ఉద్యమంపై లహరిగార్డెన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎస్టీయూ ఉపాధ్యాయులు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో మద్దిలేటి, జహీర్, శ్రీనివాసులు, సురేందర్, జగన్, పార్వతి, స్వప్న పాల్గొన్నారు.

ఆలయ భూములు కాపాడాలని వినతి

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని కుడికిళ్ల గ్రామానికి చెందిన గొల్ల కురువలకు సంబంధించిన మల్లయ్య దేవుడి భూములను కాపాడాలని గొల్ల కురువలు బుధవారం తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన కొందరు మల్లయ్య గుడి సమీపంలోని భూములను ఆక్రమించుకుంటున్నారన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి మోకపైకి వచ్చి దేవుని భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గొల్ల కురుమలకు సంబంధించిన దేవుని భూములు అయినందునే గ్రామానికి చెందిన కొందరు దౌర్జన్యంతో వ్యవసాయం చేస్తూ.. ఉత్సవాలు జరగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



వినతిపత్రం ఇస్తున్న గొల్ల కురువలు



పాలవెల్లువ

- పాడితో కరువును జయిస్తున్న రైతులు
- తిమ్మినోనిపల్లిలో ఇంటింటా ఆవులు, గేదెలు
- రోజుకు 3వేల లీటర్ల పాల ఉత్పత్తి
- ఒక్కో రైతుకు నెలకు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం



ఆవు నుంచి పాలు సేకరిస్తున్న రైతు



తిమ్మినోనిపల్లిలో నిర్వహిస్తున్న పాల కేంద్రం

వెల్దండ: ఆ గ్రామం పాడితో కళకళలాడుతూ ఉంటుంది. వర్షాలేక తీవ్ర కరువు నెలకొంది. ప్రతి ఏటా సాగుచేసిన పంటలు ఎండిపోవడంతో అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఇంటింటా ఆవులు, గేదెలను పెంచుకుని పాల ఉత్పత్తితో ఆ గ్రామస్తులు కరువును జయించారు. ప్రతి ఏడాది సాగుచేసిన పంటలు ఎండిపోవడంతో ప్రత్యామ్నాయంగా పాడిని నమ్ముకొన్నారు. ప్రతి రోజు వేలాది లీటర్ల పాల ఉత్పత్తితో గ్రామాన్ని పాలవెల్లువలా మార్చేశారు.

నాలుగేళ్లుగా వర్షాల్లేక..

వరుసగా నాలుగేళ్లుగా వర్షాలేక మండలంలోనే చాలా గ్రామాల్లో రైతుల కుటుంబ పోషణకు నానా అవస్థపడుతుంటే తిమ్మినోనిపల్లి గ్రామస్తులు మాత్రం పాడిని నమ్ముకుని కరువును తమ దరిదాపుల్లోకి రాకుండా చేస్తున్నారు. తిమ్మినోనిపల్లిలో దాదాపుగా 200కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కరువును జయించడానికి పాడిపరిశ్రమలను నమ్ముకొని జీవిస్తున్నారు. ఇంటింటా ఆవులు, గేదెలను పెంచి పాల ఉత్పత్తితో ఉపాధి పొందుతున్నారు.

గ్రామంలో మూడు కేంద్రాలు

గ్రామంలో రెండు ప్రభుత్వ, ఒక ప్రైవేట్ పాల కేంద్రాలను నిర్వహిస్తున్నారు. రోజుకు దాదాపు 3వేలకు పైగా పాలను సేకరిస్తారు. రైతులకు 15రోజులకోసారి రూ.5లక్షల నుంచి రూ.30లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఇదే తరహాలో మండలంలోని కొట్ర, వెల్దండ, కుప్పగండ్ల, పెద్దాపూర్, చౌదర్‌పల్లి, రాచూర్, రాఘయపల్లి గ్రామాల్లో రైతులు అధిక సంఖ్యలో పాడి పరిశ్రమపై ఆధార పడి జీవిస్తున్నారు. ప్రభుత్వం పాడి రైతులకు ప్రోత్సాహం కల్పిస్తే మరింత పెరిగే అవకాశం ఉంది.

వసతిగృహంలో పందుల స్వైరవిహారం



వెల్దండ బాలుర వసతి గృహంలో సంచరిస్తున్న పందులు

వెల్దండ: మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. విద్యార్థులు భోజనం చేసే సమయంలో పందులు రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి పందుల బెడద నుంచి కాపాడాలని విద్యార్థులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

లోకల్ వాయిస్

పింఛన్ చెల్లించాలి



వెల్దండ: వికలాంగులకు పింఛన్ చెల్లించాలి. పోస్టల్ ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి లబ్ధిదారులకు పింఛన్లు అందించాలి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మమ్మల్ని ఆదుకోవాలి.
– రామస్వామి, వెల్దండ

9రకాల సరుకులు అందించాలి



వెల్దండ: గత ప్రభుత్వాలు రేషన్ దుకాణాల ద్వారా 9రకాల సరుకులు పంపిణీ చేసేవారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రోజురోజుకు సరుకులను తగ్గించి కేవలం బియ్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో మాదిరిగానే 9రకాల సరుకులను అందించాలి. పప్పు, చక్కెర, నూనెలకు ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
– నారాయణ, వెల్దండ

భూములు ఆక్రమించారు.. బెదిరిస్తున్నారు



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కల్వకుర్తి రూరల్: మండలంలోని జీడిపల్లికి చెందిన ఎనిమిది మంది రైతుల భూములను ఇద్దరు వ్యక్తులను అక్రమంగా ఆక్రమించుకుని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆ రైతులు ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. జీడిపల్లికి చెందిన సేవ్య, సాయి, శేఖర్, బాలమైసయ్య, బంగారమ్మ, హర్య, సోని, నానుక గ్రామంలోని 76 సర్వే నంబర్‌లో ప్రభుత్వం ఎకరా భూమిని కేటాయించింది. కుర్మిద్ద శివారులో సర్వేనెంబర్ 251లో భూములను కొనుగోలు చేసి సరిహద్దులను చెరిపివేసి ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఆక్రమించుకుంటున్నారని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో సర్పంచ్ బీమ్లా ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.

కార్పొరేషన్ రుణాలు అందించాలి



వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

వెల్దండ: కార్పొరేషన్ రుణాలు అందజేయాలని ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఎంపికైన లబ్ధిదారులు బుధవారం ఈఓపీఆర్డీ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి నెలలు గడుస్తున్నా నేటికీ రుణాలు అందించలేదన్నారు. అధికారులు సకాలంలో ఎంపికైన లబ్ధిదారుల పేర్లను జిల్లా అధికారులకు పంపడంలో అలస్యం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో లబ్ధిదారులు నిరంజన్, ఆనంద్, అంజయ్య, రాజు, రాములు, చంద్రశేఖర్, లక్ష్మణ్, పరుషరాం, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పంజుగులలో పశు వైద్యశిబిరం

కల్వకుర్తి రూరల్: మండలంలోని పంజుగులలో బుధవారం క్రీమ్‌లైన్ డెయిరీ (జెర్సీ) ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 150పశువులకు పశువైద్యులు ప్రతాప్‌రెడ్డి చికిత్సలు చేశారు. నట్టలమందును ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, జనార్దన్, నరసింహ, రైతులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

వంగూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, విద్యాసాగర్, గోవర్ధన్, విష్ణువర్ధన్‌రెడ్డి, కమాలాకర్‌రావు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఊర్కొండ: సెప్టెంబర్ 17న విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు కోరారు. బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే మండల కేంద్రంలోని 404 సర్వే నెంబర్‌లో 91, 92, 93, 94 గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్న ప్లాట్లకు సంబంధించి కొందరు నకిలీ ధ్రువీకరణ పత్రాలతో గ్రామ పంచాయతీ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని తెలిపారు. విలువైన భూమిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో నేత్ర వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి శివరాం

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమనగల్లు లయన్స్ క్లబ్, కల్వకుర్తి వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి శివరాం శిబిరాన్ని ప్రారంభించారు. 63మందిని వైద్యులు పరీక్షించారు. వీరిలో 42మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరిని జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు కలిమిచెర్లగోపాల్, కార్యదర్శి శ్రీధర్, జోన్ చైర్మన్ లింగం, ఆంజనేయులు, సంపత్, వెంకటేష్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారధి :నేనే రాజు నేనే మంత్రి

అశోక : జయ జానకి నాయక

నేషనల్ : లై

సామూహిక సెలవుకు దరఖాస్తులు

ఊర్కొండ: సెప్టెంబర్ ఒకటిన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సామూహిక సెలవులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం రెవెన్యూ ఉద్యోగులు బుధవారం తహసీల్దార్ రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో మెలగాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, క్రీడాస్ఫూర్తితో మెలగాలని ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని తోటపల్లిలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్–14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడారు. అండర్–14లో ఖోఖోలో 12మందిని, అండర్–17 విభాగంలో 12మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాసునాయక్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రోసావేరోనిక, పీఈటీలు శారదాబాయి, యాదయ్యగౌడ్, రవికుమార్, ప్రకాష్, అంజయ్య, శ్రీనివాసు, జగన్ పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

కల్వకుర్తి రూరల్: హరితహారంలో భాగంగా నాటిన ప్రతిమొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని సీఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. స్థానిక హరిహర టౌన్‌షిప్‌లో ఆయన బుధవారం 500మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి, కాలనీవాసులున్నారు. అలాగే పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో డీఎం సుధాకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.



మొక్క నాటుతున్న సీఐ మల్లికార్జున్‌రెడ్డి

Zone Guide

క్రీడాకారుల ఎంపిక

వంగూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేసినట్లు ఎంఈఓ శంకర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అండర్–14, 17 విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించి ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గస్థాయిలో జరిగే ఈ పోటీలకు ఒక్కో పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొనవచ్చనితెలిపారు.

రేషన్ డీలర్‌ను తొలగించండి

వంగూరు: మండలంలోని సర్వారెడ్డిపల్లికి చెందిన రేషన్ డీలర్‌ను తొలగించాలని గ్రామసర్పంచ్ పుల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వారెడ్డిపల్లి తండా, సర్వారెడ్డిపల్లికి ఒకే డీలరు ఉండడంతో సక్రమంగా పంపిణీ చేయడం లేదని వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కృష్ణ, జగన్, శ్రీను, లచ్చునాయక్, కృష్ణ తదితరులు ఉన్నారు.

గణపయ్య సందడి!

- 25న కొలువుదీరనున్న ఆదిదేవుడు
- విక్రయానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు

కల్వకుర్తి రూరల్: భక్తులను దీవించడానికి మన బొజ్జ గణపయ్య సిద్ధమయ్యారు. శుక్రవారం నుంచి ప్రతి వీధిలో ఆదిదేవుని దర్శన భాగ్యం కలగనుంది. చిన్నాపెద్ద ఏకమై విఘ్నేశ్వరుడి సేవలో మునిగి తేలనున్నారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలో పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. రాజస్తాన్ నుంచి పలువురు కార్మికులు నాలుగు నెలలుగా కష్టపడి వినాయక విగ్రహాలను పట్టణంలో తయారు చేశారు. తమ కళానైపుణ్యంతో వివిధ రూపాల్లో గణపయ్యలను తయారీ చేసి తుది మెరుగులు దిద్దుతున్నారు. 10 ఫీట్ల నుంచి 20 ఫీట్ల వరకు స్థానికంగానే విగ్రహాలను తయారు చేసి అందుబాటులో ఉంచారు. హైదరాబాద్ నుంచి విగ్రహాలకు కావాల్సిన ముడి సరకులను తెచ్చుకుని రంగులు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా పండుగ వాతావరణం కల్వకుర్తిలో జోరందుకుంది. గణేష్ ఉత్సవ కమిటీలు తమదైన శైలిలో విగ్రహాలను ప్రతిష్ఠించడానికి సన్నద్ధమయ్యారు. దేవతామూర్తిని ఎంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దితే అంత పేరు వస్తుండడంతో ఈసారి నిర్వాహకులు పోటీ పడి విరాళాల సేకరణ పూర్తి చేసుకుని మండపాలను తీర్చిదిద్దే పనిలో ఉన్నారు.



విగ్రహాలను పరిశీలిస్తున్న మండప నిర్వాహకులు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు



ఆటోలో తరలుతున్న విగ్రహం



విగ్రహానికి మెరుగులు దిద్దుతున్న రాజస్తాన్ కార్మికుడు

ఇంటర్వ్యూ

శాంతియుతంగా జరుపుకోవాలి

గిరికుమార్ కల్కోట, సీఐ, వెల్దండ

(అంశం : వినాయక ఉత్సవాలు)



వెల్దండ: వినాయక చవితి, బక్రీద్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని వెల్దండ సీఐ గిరికుమార్ తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని బుధవారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: పశువులను అక్రమంగా తరలించకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారా.?

జవాబు: బక్రీద్‌ను పురస్కరించుకుని పశువులను అక్రమంగా తరలించకుండా వంగూర్ మండలం డిండిటోల్‌గేట్ వద్ద, చారకొండ మండల కేంద్రంలో, వెల్దండ మండలం కొట్రగేట్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం.

ప్రశ్న: పశువులను తరలించకుండా రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

జవాబు: రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నే పోలీసులను సమాచారం అందించాలి.

ప్రశ్న: వినాయక విగ్రహ ఏర్పాటుకు అనుమతి పొందాలా.?

జవాబు: కచ్చితంగా పోలీసుల అనుమతి పొందాలి.

ప్రశ్న: డీజేలకు అనుమతి ఉందా.?

జవాబు: వినాయక మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతులు లేవు. వంగూర్, వెల్దండ, చారకొండ మండలల్లో ఉన్న డీజే నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశాం. మైక్‌లకు మాత్రమే అనుమతి ఉంది. ఊరేగింపులో అనుమతితో సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేసుకోవచ్చు.

రిజర్వాయర్ పనుల అడ్డగింత

కల్వకుర్తి రూరల్: మండలంలోని జంగారెడ్డిపల్లి, తిమ్మరాశిపల్లి గ్రామాల మధ్య 420ఎకరాల భూమి ఈ రిజర్వాయర్ నిర్మిస్తే ముంపునకు గురవుతుందని రిజర్వాయర్ నిర్మాణాన్ని అడ్డుకొన్నారు. పంటలు పండేభూములను రిజర్వాయరు ద్వారా ముంచకుండా ఎల్లికల్లు, తిమ్మరాశిపల్లి చెరువుల కెపాసిటీ పెంచి రిజర్వాయర్ కింద వాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా సర్వే అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. సుమారు గంటపాటు రైతులంతా రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకించారు. సింగిల్‌విండో డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పర్వతురెడ్డితో పాటు 20మంది రైతులు సర్వే పనులను వద్దని, భూములను కాపాడాలన్నారు.

వరి పంట పరిశీలన

వంగూరు: మండలంలోని రంగాపూర్‌లో బుధవారం ఏఓ తనూజారాజు వరిపంటను పరిశీలించింది. ప్రస్తుతం వరిపైర్లకు కాండం తొలుచు పురుగు సోకుతుందని దీనిపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. ఈ పురుగు సోకిన విషయాన్ని రైతులు మొదట గ్రహించాలని ఆ తర్వాత 4జీ గుళికలు వేసి నివారించవచ్చని తెలిపారు. ఈ గుళికలు వేసే సమయంలో వరిచేనులో నీటిమట్టం తక్కువగా ఉండాలని ఆమె సూచించారు.

బీజేపీని బలోపేతం చేయాలి



బీజేపీలో చేరుతున్న కార్యకర్తలు

వెల్దండ: బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కొట్రగేట్ సమీపంలో చెన్నారెడ్డి గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, భూపతిరావు, బాలస్వామి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రామస్వామి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

'ఎమ్మెల్యేను నిందించడం తగదు'

కల్వకుర్తి రూరల్: సమస్యపై ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎప్పుడూ ఏ పార్టీలో ఉంటారో తెలియని వారు విమర్శలకు దిగడం విడ్డూరంగా ఉందని మండల, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పవన్ కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేను విమర్శించడం తగదన్నారు. సమావేశంలో నాయకులు గంగాధర్, నిజాం, రాహుల్, ఖదీర్, రంజిత్‌రెడ్డి, బంగారి, నరేష్, రామకృష్ణ, రాంచందర్‌సింగ్, షాకీరు, ఆరీఫ్ ఉన్నారు.

వెల్దండ: ప్రభుత్వంపై పోరాటం చేసి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో జరిగిన అక్రమాలను వెలికితీశారని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్‌లు పేర్కొన్నారు. బుధవారం వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ కుట్రదారులు ఉంటూ టీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీకులేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, హైమద్, జైరాం, మురళీ, మల్లేష్ తదితరులు ఉన్నారు.